నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 07 అక్టోబర్ 2023 | www.navatelangana.com

జోగిపేటలో రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ- జోగిపేట

జోగిపేట మున్సిపాలిటీలో రూ.1 కోటితో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. గౌని చౌరస్తా నుంచి బసవేశ్వర విగ్రహం వరకు సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేపట్టాలని, మున్సిపల్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, రాష్ట్ర మార్కెట్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు సత్యం, లక్ష్మణ్, అనిల్, రవీంద్ర గౌడ్, వెంకటేశం, సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు మానయ్య, సానిటరీ ఎస్సై వినయ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకే అల్పాహారం



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు కేసీఆర్ టిఫిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై .నరోత్తం అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కేసీఆర్ టిఫిన్ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు టిఫిన్ భోజనాన్ని వడ్డించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

8 మందికి కన్‌ఫం
మూడు చోట్ల టెన్షన్

నియోజకవర్గం	అభ్యర్థుల పరిశీలన
అందోల్	దామోదర రాజనర్సింహ
సంగారెడ్డి	తూర్పు జగ్గారెడ్డి
జహీరాబాద్	డాక్టర్ చంద్రశేఖర్
పటాన్‌చెరు	కాట శ్రీనివాస్ గౌడ్
నర్సాపూర్	గాలి అనిల్‌కుమార్
మెదక్	మైనంపల్లి రోహిత్‌రావు
గజ్వేల్	నర్సారెడ్డి
హుస్నాబాద్	పొన్నం ప్రభాకర్
నారాయణఖేడ్	సురేష్ షేట్కర్/సంజీవరెడ్డి
దుబ్బాక	చెరుకు శ్రీనివాసరెడ్డి/ శ్రావణ్‌కుమార్/కత్తి కార్తిక
సిద్దిపేట	మరికంటి భవానీరెడ్డి/తాడూరు శ్రీనివాసగౌడ్ గూడూరు శ్రీనివాస్/దరిపల్లి చంద్రం/వర్మ/నాగరాజు

- ఒకే పేరుతో ఏఐసీసీకి ప్రతిపాదన
- వారే అభ్యర్థులుగా కన్‌ఫం
- మూడు నియోజకవర్గాల్లో ఇద్దరు ముగ్గురి పేర్లు
- అక్కడే ఆశావాహుల్లో టెన్షన్
- ఇతర పార్టీల నుంచి వచ్చినోళ్లకు టికెట్లు










నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల షెడ్యూల్ రానుండడంతో కాంగ్రెస్ పార్టీ సైతం అభ్యర్థుల్ని ప్రకటించే ప్రక్రియను వేగం చేసింది. ఆశావాహుల నుంచి దరఖాస్తుల్ని పరిశీలించిన టీపీసీసీ ఒడపోత తర్వాత అధిష్టానం అమోద ముద్ర కోసం జాబితాను పంపింది. అందులో 70 నియోజకవర్గాల వరకు ఒకే పేరుతో జాబితా పంపడంతో వారందరూ అభ్యర్థులుగా ఖరారు కానున్నారు. అందులో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో ఎనిమిది నియోజకవర్గాలకు ఒకే పేరును పంపించారు. మరో మూడు స్థానాలకు పోటీ తీవ్రంగా ఉండడంతో ఎక్కువ మంది పేర్లను పంపారు. దీంతో ఒకే పేరున్న నియోజకవర్గాల్లో ఇప్పటికే వారు ఎన్నికల ప్రచారాన్ని షురు చేశారు. ఏదో రూపంలో జనంలో ఉండేందుకు కార్యక్రమాలు చేస్తున్నారు. మూడు చోట్ల మాత్రం అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటిస్తే తప్ప తమ పేరు అందులో ఉంటుందో లేదో తెలియని టెన్షన్ ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు గెలుపు గుర్రాల్ని బరిలో దించేందుకు కాంగ్రెస్ తీవ్రమైన కసరత్తు చేసిందని చెబుతున్నారు. అందుకే అభ్యర్థుల ప్రకటనలో కాస్త ఆలస్యమైనా ధీటైన అభ్యర్థులే పోటీలో ఉంటారంటున్నారు.

8 మంది ఖరారు

కాంగ్రెస్ అధిష్టానానికి పంపిన జాబితాలో ఒకే పేరున్న ఎనిమిది మంది అభ్యర్థులు ఖరారు కానున్నారు. సంగారెడ్డి జిల్లాలో అందోల్ నుంచి మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, పటాన్‌చెరు నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన కాట శ్రీనివాస గౌడ్, జహీరాబాద్ నుంచి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పేర్లున్నాయి. మెదక్ జిల్లాలో నర్సాపూర్ నుంచి గాలి అనిల్‌కుమార్, మెదక్ నుంచి మైనంపల్లి రోహిత్‌రావు పేర్లున్నాయి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ నుంచి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, హుస్నాబాద్ నుంచి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేరు పంపారు. ఎనిమిది నియోజకవర్గాల్లోనూ ఒక్కో పేరు మాత్రమే ఏఐసీసీకి పంపినందున వారందరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కానున్నారు. ఆ నియోజకవర్గాల్లో బలమైన నాయకులున్నందున అక్కడ టికెట్ కోసం పోటీ పడే పరిస్థితి లేదు. అందుకే ఒక్కో పేరు మాత్రమే పంపారు.

మూడు చోట్ల టెన్షన్

ఒకే పేరు కాకుండా ఇద్దరు ముగ్గురి పేర్లను ప్రతిపాదిస్తూ పంపిన నియోజకవర్గాల్లో సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ కూడా ఉంది. అక్కడ మాజీ ఎంపీ సురేష్ షేట్కర్, సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి ఇద్దరు టికెట్ రేసులో ఉన్నారు. ఇద్దరు కూడా నియోజకవర్గంలో బలమైన పట్టున్న నాయకులు కావడంతో ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. అందుకే వారిద్దరిలో ఒకరికిచ్చి మరొకర్ని సహకరించేలా చేయడానికి ప్రయత్నించినా ఫలించలేదు. అందుకే అక్కడ అభ్యర్థి ఖరారు తుది జాబితాలోనే చేసే అవకాశముందంటున్నారు. దీంతో ఆ ఇద్దరిలోనూ టికెట్ వస్తుందా..? రాదా..? అన్న టెన్షన్ పెరుగుతోంది. ఇక సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట నియోజకవర్గంలో టికెట్ కోసం చాలా మందే దరఖాస్తు చేశారు. వారిలో మరికంటి భవానీరెడ్డి, తాడూరు శ్రీనివాస గౌడ్, గూడురు శ్రీనివాస్, మీసం నాగరాజు, దరిపల్లి చంద్రం, సూర్యచంద్రవర్మ పోటీ పడుతున్నారు. దుబ్బాక నుంచి చెరుకు శ్రీనివాసరెడ్డి, శ్రావణ్‌కుమార్, కత్తి కార్తిక పోటీ పడుతున్నందున ఎవరికిస్తారో తేలట్లేదు.

బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చినోళ్లకు టికెట్

కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు విషయంలో స్వంత పార్టీ వాళ్లతో పాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు సైతం టికెట్లు ఇస్తున్నారు. ఒకే పేరు పంపిన ఎనిమిది నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన వారి పేర్లు కూడా ఉన్నాయి. జహీరాబాద్ ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి మాజీ మంత్రి గీతారెడ్డి అనారోగ్య కారణాలరీత్యా పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ రేసులో ఉన్న నరోత్తం సైతం ఇటీవల బీఆర్ఎస్‌లో చేరి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ అయ్యారు. దీంతో కాంగ్రెస్ నియోజకవర్గానికి చెందిన బలమైన నాయకుడు కరువయ్యారు. దీంతో బీజేపీలో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకుని జహీరాబాద్ టికెట్ హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆయన ఒక్క పేరుతో అధిష్టానానికి జాబితా పంపారు. అలాగే మెదక్ టికెట్‌ను కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి హనుమంతారావు కొడుకు మైనంపల్లి రోహిత్‌రావుకు టికెట్ ఇస్తున్నారు. మెదక్ నుంచి ఆయన పేరును మాత్రమే పంపారు. దీంతో ఆ రెండు నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించిన కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడారు. మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామా చేశారు.

బీవీఆర్ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్ అవార్డు

- అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను అభినందించిన కళాశాల యాజమాన్యం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటి కళాశాలలో సిఎస్ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న గణేష్ నాయుడుకి డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని అన్నమలై విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ తిరు వెంకట నాథన్ మార్గదర్శకత్వంలో బి వి ఆర్ ఐ టి కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గణేష్ నాయుడు, ఆటోమేటిక్ నంబర్, ప్లేట్ రికగ్నేషన్ యూజింగ్ మిషన్ ,లెర్నింగ్ టెక్నిక్స్‌పై పరిశోధనలు చేసినందుకు తమిళనాడు అన్నమలై యూనివర్సిటీ నుంచి గణేష్ నాయుడుకి డాక్టరేట్ అవార్డు లభించింది. ఈ అవార్డును తమిళనాడు గవర్నర్ తిరు ఆర్ ఎన్ రవి చేతుల మీదుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గణేష్ నాయుడు అందుకున్నారు. డాక్టరేట్ అవార్డు అందుకున్న గణేష్ నాయుడుని బి.వి.ఆర్.ఐ.టి కళాశాల యాజమాన్యం కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ ,ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, సిఎస్బిఎస్ డాక్టర్ కే దశరథ రామయ్య, మేనేజర్ బాపిరాజు లు అభినందించారు. ఈ సందర్భంగా గణేష్ నాయుడు మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహాయ సహకారాలు అందించిన బీవీ ఆర్ ఐ టి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బీఆర్టియూ నుంచి సీఐటీయూలో చేరిన ఆశ వర్కర్లు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సందర్భంగా పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి చెందిన ఆశ వర్కర్లు సమ్మెను బలోపేతం చేయడానికి బీఆర్టియూ సంఘం నుంచి సీఐటీయూ లో చేరారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి తెలిపారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలానికి చెందిన పుల్లూరు పీహెచ్సీ ఆశ వర్కర్స్ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆశా సమ్మెశిబిరం వద్ద సీఐటీయూ యూనియన్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది సమ్మె చేస్తున్నారన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 12 రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డు ఇచ్చి, రూ.5 లక్షల ఆరోగ్య భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పారితోషికాలు కాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం పద్మ, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రెసోనెన్స్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన అభినందనీయం

- రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు
- మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు
- ఐఓక్యూఎంలో అద్భుత ప్రతిభ
- 47 మంది విద్యార్థులు రీజినల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌కు అర్హత



నవతెలంగాణ-పటాన్‌చెరు

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో రెసోనెన్స్ విద్యార్థుల ప్రదర్శన అద్భుతమని రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం మండలలోని నందిగామ శివార్‌లోని రెసోనెన్స్ గురుకులం విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతు రెసోనెన్స్ స్కూల్ విద్యార్థులు 19 మంది ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐఓక్యూఎం)లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీరంతా రెండో దశలోని రీజినల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఆర్ఎంఓ)కి అర్హత సాధించారన్నారు. ఈ ఒలింపియాడ్ ను భారతదేశంలోని మ్యాథమెటిక్స్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మా విద్యార్థుల అపూర్వ ప్రదర్శనగా ఆయన అభివర్ణించారు. ఒకే పాఠశాల నుంచి ఇంతమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అరుదైన విషయమన్నారు. ప్రపంచంలోనే అత్యంత కష్టతరమైన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో మొదటి బ్యాచ్ విద్యార్థులు ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడం సంతోషకరమైన విషయమన్నారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే మా దృఢ నిబద్ధతకు నిదర్శనమన్నారు. జేఈఈ, నీట్, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షల విద్యార్థులకు బలమైన పునాదిని అందించాలన్న లక్ష్యంతో పాఠశాలను స్థాపించామని తెలిపారు. రెసోనెన్స్ పాఠశాల ప్రత్యేకమైన పాఠ్యాంశాలను అభివృద్ధి చేసిందన్నారు. అప్లికేషన్ ఆధారిత బోధనపై ఎక్కువ దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ఈ విశిష్ట విధానం విద్యార్థులకు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు. రెసోనెన్స్ వివిధ ఒలింపియాడ్ పరీక్షలకు విద్యార్థులను ట్రైన్ చేస్తోందన్నారు. సైన్స్, మ్యాథ్స్, సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టులతో పాటు బోర్డు పరీక్షకు కూడా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.ఐఓక్యూఎం అనేది ప్రతిష్టాత్మకమైన పరీక్ష అని ఈ పరీక్షకు ప్రయత్నిస్తున్న వారిలో చాలా తక్కువ మంది మాత్రమే అర్హత సాధిస్తూ ఉంటారన్నారు.47 మంది రెసోనెన్స్ విద్యార్థులు ఆర్ఎంఓకి సెలెక్ట్ అయ్యారన్నారు. దేశవ్యాప్తంగా 4694 మంది విద్యార్థులు అర్హత సాధించగా, అందులో 47 మంది రెసోనెన్స్ విద్యార్థులే ఆర్ఎంఓకి సెలెక్ట్ అయ్యారన్నారు. తెలంగాణ నుంచి 281 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకనై సమాజ అభ్యున్నతికి పాటుపడతా

- నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్ చెరు

బీసీల అభ్యున్నతికి కృషిచేసేందుకు ఒడ్డే ఓబన్న లాంటి మహనీయుల ఆశయాలు అనుసరించడం అవసరం అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయంలో వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి నీలం మధు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బీసీ బిడ్డగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలతరుపున,ప్రజల మనిషిగా మీ ముందుకు వస్తానని తెలిపారు. నాయకునిగా కాకుండా ఓ వ్యక్తిగా ప్రజలగొంతుగా బీసీ బిడ్డగా మీలో ఒకనిగా నిరంతరం మీ అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు. మన జనాభా శాతం ఎంత మనం ఎక్కడున్నాం అని ప్రతీ ఒక్కరూ ఆలోచించుకోవాలని తెలిపారు. ముదిరాజ్ జాతిని, బీసీ సంఘాలను దూరం పెట్టడం అన్యాయమన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా పాదయాత్రగా ప్రతీ ఇంటికీ నేను వెళ్తానని తెలయజేశారు. ప్రతీగడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని గ్రామల్లో పట్టణాల్లో తిరిగి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానన్నారు. నాలుగేళ్ల ఎన్ఎంఆర్ యువసేన, అభిమానులు, అనుచరులు, బంధువులు అన్నివర్గాలతో కలుపుకుని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. నీలం మధు ముదిరాజ్‌ను రాష్ట్రవ్యాప్తంగా తెలిసేలా ఈ సామాజిక సేవాకార్యక్రమాలే నని, పటాన్‌చెరు గడ్డ మీద నాకు సబ్బండ వర్గాల మద్దతు ఉందన్నారు. అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంతోనే ముదిరాజ్ లను దూరం పెడతారా అంటూ వారిలో చైతన్యం పెరిగి అందరూ ఒక్కతాటిపైకి వచ్చిపోరాడుతున్నారని తెలిపారు. బీసీ సబ్బండ వర్గాలకోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్,మురళీ, రాజ్ కుమార్,ఈశ్వర్, దస్తగిరి, ఎల్లప్ప,రాజు,జగదీష్,కృష్ణ, ఎన్.ఎం.ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పు నిర్వహించిన ఆశా వర్కర్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరింది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పారితోషకాలు రూ.18 వేల రూపాయలను పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో 32 ఏళ్లుగా మైదాన ప్రాంతంలో 18 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. స్కీమ్ ప్రారంభం నుంచి ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణా కార్యక్రమాల్లో తర్ఫీదు పొంది ఉన్నారన్నారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అనేక రకాల జబ్బులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశ వర్కర్ల కీలక పాత్ర పోషించారు అని అన్నారు.డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు కూడా ప్రకటించారన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్న పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశాలకు ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకపోవడం వల్ల ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారన్నారు. కేవలం రూ.9750 పారితోషకాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. వీటితో ఆశ వర్కర్ల కుటుంబాలు పోషణ ఏ విధంగా సాగుతాయని ప్రశ్నించారు. అదనపు పనులు ఆశలతో చేయించకూడదు అని అన్నారు. టీబీ పూటం డబ్బాలను ఆశలతో మోపించ కూడదని, టీబీ, లెప్రసీ, కంటి వెలుగు కార్యక్రమాల్లో పాల్గొన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియల్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ప్రింట్ చేయించి వీరికి ఉచితంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, వరలక్ష్మీ వీరమని, శారద, జ్యోతి, సునీత, అనిత, భారతి, షహనీ, రేణుక, రాధా పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో పాము కలకలం



నవతెలంగాణ.- హత్నూర

మండల కేంద్రమైన హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో నాగుపాము ఒక్కసారిగా రావడంతో శుక్రవారం అధికారులు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తహసీల్దార్ కార్యాలయం చుట్టూ అపరిశుభ్రత ఉండడంతో పాటు ముళ్లపొదలు ఉండడంవల్ల క్రిమి కీటకాలు తరచూ వస్తున్నాయని కార్యాలయానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒక్కసారిగా నాగుపాము కార్యాలయంలోకి రావడంతో ప్రజలు అధికారులు భయాందోళనకు గురై కర్రతో పామును కొట్టి చంపారు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ- రామచంద్రాపురం:

భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీ బీ పార్క్ టాంక్ ప్రాంగణంలో శుక్రవారం బతుకమ్మ చీరల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పలు సమస్యలు పరిష్కరించాలని సొసైటీ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ స్పందిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. సీసీ రోడ్ మంజూరైందన్నారు. కాలనీలో ఉన్న అన్ని సమస్యలు దశల వారిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా సామగ్రి టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ లక్ష్మీ, ఎంపీడీఓ విశ్వప్రసాద్ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, వైస్ ఎంపిపి లక్ష్మణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ విమల వీరేశం, బీఆర్ఎస్ నాయకులు క్రిష్ణ గౌడ్, నందా కిషోర్, వరకుమర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

రాష్ట్రంలోని ఆడపడుచులకు సీ.ఎం కేసీఆర్ పెద్దన్నగా మారి ప్రతి ఏటా దసరా పండుగ కానుకలుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు బొల్లారం మున్సిపాలిటీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 4, 5, 16 వార్డులలో ఏర్పాటుచేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీ.ఎం కేసీఆర్ మహిళలకు పెద్దన్నగా మారి దసరా కానుకగా బతుకమ్మ చీరలను ప్రతి ఏటా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సీ.ఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కౌన్సిలర్లు వి.నిహారిక, రాధా, రఘు, స్థానిక నాయకులు గోపాల్ రెడ్డి, శేఖర్ , నరసిం, విజయ, సాయి, కాంతమ్మ, ఇందు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- జిన్నారం

జిన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ నీలం సంజీవ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీధర్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు బ్రహ్మేంద్ర గౌడ్ ,మల్లేష్, రాఘవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, నిఖిల్ గౌడ్, రమేష్, బాలరాజ్, కిషన్, గోపాల్, శేఖర్ పాల్గొన్నారు.

ఫార్మారంగంలో సాంకేతికతకు పెద్దపీట

- గీతమ్‌లో నిర్వహించిన ఫార్మా కాంక్లేవ్



నవతెలంగాణ-పటాన్ చెరు

ఫార్మాస్యూటికల్ రంగం ఇటీవలి కాలంలో గణనీయమైన మార్పులను చవిచూసిందని, దాని భవిష్యత్తును రూపొందించడంలో నూతన సాంకేతికతలు కీలక పాత్ర పోషించనున్నట్టు పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 'ఫార్మా భవిష్యత్తు - తక్షణ ఆవశ్యకత' అనే ఇతివృత్తంతో శుక్రవారం 'ఫార్మా కాంక్లేవ్-2023'ని నిర్వహించారు. ఫార్మా పరిశ్రమ నిపుణుల ఆలోచనలు తెలుసుకుని, పరిశ్రమ-విద్యారంగం మధ్య అంతరాన్ని తగ్గించడం, మెరుగైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేసే అత్యాధునిక పరిశోధనలో సహకరించుకోవడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. పరిశ్రమ అధినేతలు, నిపుణులతో సహా విశిష్ట అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆ రంగంపై లోతైన విశ్లేషణతో పాటు మెరుగైన భవిష్యత్తు కోసం పలు సూచనలు చేశారు. ఫార్మా పరిశ్రమ వృద్ధిలో సాంకేతికత పాత్రను గ్రాన్యూల్స్ ఇండియా ముఖ్య మానవవనరుల విభాగ అధికారి ఉమారావు నొక్కిచెప్పారు. ఫార్మా పరిశ్రమ ప్రపంచ మార్కెట్ ఆదాయం 2031 నాటికి సుమారు 1.2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఉద్యోగ అవకాశాలు రెండు శాతం, డేటా సైన్స్ లో 21 శాతం, అమ్మకాలలో నాలుగు శాతం వృద్ధి ఉంటుందని ఆమె అంచనా వేశారు. ఫార్మా వృత్తిలో అభివృద్ధి చెందడానికి బృందాలతో కలిసి పనిచేయడం, నాయకత్వం వహించడం, సమస్యలకు పరిష్కారాలు చూపడం, సాంకేతిక విశ్లేషణాత్మక ఆలోచన, బలమైన సంఖ్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం అవసరమని సూచించారు.ఫార్మా పరిశ్రమలో అందుబాటులో ఉన్న ఉద్యోగావకాశాలతో పాటు ఆశాజనకమైన కెరీర్ అవకాశాల గురించి జెనారా ఫార్మా ఉపాధ్యక్షుడు (నాణ్యత-ఫిర్యాదులు) తిలక్ కుమార్ షా వివరించారు. ఫార్మా పరిశ్రమలో ఆవిష్కర్తల ఆవశ్యకత, ఉపాధి అవకాశాలకు తగ్గట్టుగా విద్యార్థులు ఎలా సమాయత్తం కావాలో నోవార్టిస్ ని రెగ్యులేటరీ డైరెక్టర్ డాక్టర్ సుబాస్ చంద్ర మహాపాత్ర తెలిపారు. పరిశోధనలపై ఫార్మా పరిశ్రమ మరింత దృష్టి సారించాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ విజ్ఞప్తి చేశారు. రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా ఎదుగుతూ, ఎగుమతుల చేసే స్థాయికి చేరుకుందని, ఫార్మా పరిశ్రమకు కూడా ఆ రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాతి వేణుకుమార్ మాట్లాడుతూ, ఫార్మా పరిశ్రమలోని నిపుణుల మధ్య విజ్ఞాన మార్పిడి ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పారు. అరబిందో ఫార్మా, హెటిరో, జోడాస్ ఎక్స్పొయిమ్, ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్, శ్రీకృష్ణ, ఫార్మా, టెక్ మహీంద్రా, శిల్పా మెడికేర్తో సహా పలు కంపెనీల ఉన్నతాధికారులు ఈ కాంక్లేవ్ లో పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సీఎఫ్ వో డాక్టర్ రమాకాంత్ బాల్ స్వాగతోపన్యాసం చేయగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ వందన సమర్పణ చేశారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు



నవతెలంగాణ-సిద్దిపేట

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎన్నికల్లో వస్తె అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని, పూర్తిగా విస్మరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినప్పటికీ ప్రభుత్వరంగ విద్యాసంస్థను తెలంగాణ ప్రభుత్వం కాపాడుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల నుండి 5177 కోట్ల స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక అనేక మంది విద్యకి దూరం అవుతున్నారని, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని పథకాన్ని ప్రవేశపెట్టారే తప్ప ఇప్పటి వరకు ఆ పథకం అమలు జరిగలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకులాలు, ఎస్ ఎం హచ్ హాస్టల్లు అద్దె భవనాలలో నడుస్తున్న దారుణమైన పరిస్థితి కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద విద్యార్థులకు ప్రభుత్వవిద్య అందని ద్రాక్షగా మారుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను, లెక్చలర్ల పోస్టులను, డిఇఓ, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కేజీ బివి, మోడల్ స్కూల్స్, యూనివర్సిటీ, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్స్ , కాస్మెటిక్ చార్జీలను వెంటనే పెంచాలని కోరారు. ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్, ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, అముదల రంజిత్, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, నాయకులు భాను, హరీష్, నవీన్, స్టాలిన్, ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శనివారం | 07 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఆశాలకు రూ.18 వేల వేతనమివ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ- సదాశివపేట

ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనమివ్వాలని, చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కనీస వేతనాలు లేకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. 12 రోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఎంతో పనిచేస్తున్నా ఆశాలకు వేతనాలు పెంచకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ శశికళ, స్వప్న స్వరూప, మాధవి, శోభ, యాదమ్మ వాణి, రాణి పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్



నవతెలంగాణ- పుల్కల్

సింగూర్ ప్రాజెక్టును శుక్రవారం కలెక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్ సందర్శించారు. ఇరిగేషన్ అధికారులను ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి ఎంత నీరు వస్తుంది, ఎంత నీరు దిగువకు వదులుతున్నారనే వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు పట్ల ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం వహించినా ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ప్రతి గంట గంటకు నీటి ప్రవాహాన్ని గమనిస్తూ ఉండాలన్నారు. ఎప్పుడైనా నీటిని దిగువకు వదిలితే అట్టి సమాచారాన్ని దిగువ భాగంలో ఉన్న మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలకు వెంటనే తెలియజేయాలన్నారు. ప్రాజెక్ట్ చూసేందుకు వచ్చిన పర్యటకులకు ప్రాజెక్టు పైకి రావడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వవద్దన్నారు.

మా భూములు రక్షించండి



నవతెలంగాణ- జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం సర్వే నంబర్.1.లో ఏళ్ల తరబడిగా ఉన్న రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములను రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హెచ్.ఎం.డి.ఎ. లే అవుట్ టి.ఎస్.ఐ.ఐ.సి.ఇండస్ట్రియల్ లే అవుట్ పేరుతో అధికారులు ప్రభుత్వ అధీనంలోకి తీసుకుంటున్నారంటూ జిన్నారం తహసీల్దార్ రవికుమార్‌కు శుక్రవారం రైతులు ఓ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సర్వే నంబరు 01 రైతులు మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ జంగొని, దుర్గయ్య దోమడుగు, రమేష్ పుట్టి, భాస్కర్, డప్పు రాజు గొప్పగోని, రాజు గౌడ్, రాళ్లకత్వ వినోద్, యాదయ్య, నాగేష్,మున్ని అంజమ్మ ,కొండకల ఎల్లమ్మ. సత్యనారాయణ, రాము, శంకర్ .తదితరులు పాల్గొన్నారు

అల్పాహార పథకం భేష్



నవతెలంగాణ- రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహారం పథకం కార్యక్రమాన్ని లాంఛనంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు సమయానికి మంచి ఆహారాన్ని అందిస్తూ విద్యాబోధన చేయాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించారన్నారు. సమయానికి మంచి పౌష్టిహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా విద్యార్జనలోనూ శారీరకంగా మానసికంగా మంచి పెరుగుదల ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మండల విద్యాధికారి జెమినీ కుమారి, కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-రామచంద్రాపురం:

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో శుక్రవారం 3.90 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాదుకు పక్కనే ఉన్న తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాలలో, కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా అవార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీజేపీ ఎలక్షన్స్ ఇంచార్జీగా ప్రభు చవాన్ నియామకం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా బీజేపీ ఎలక్షన్ ఇంచార్జీగా మాజీ మంత్రి ఆహురాద్ ఎమ్మెల్యే ప్రభు చవాన్‌ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా శుక్రవారం నియమించారు. హైదరాబాద్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వారిని కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సంగమేశ్వర్, జిల్లా నాయకులు మహేందర్, హన్మత్ రెడ్డి, రాజు, నర్సారెడ్డి, జగనాథం, చంద్రశేఖర్, సత్యనారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

మీడియా సంస్థలపై బీజేపీ దాడి సరికాదు

- జోగిపేటలో రాస్తారోకో
- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ- జోగిపేట

బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యక్రమాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలకు చేరువ చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిలను ఢిల్లీ పోలీసులు క్రూరమైన ఆరోపణలను ఉపయోగించి అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. శుక్రవారం జోగిపేట బస్టాండ్ వద్ద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం స్థానం దిగజారడం ప్రమాదకరమన్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా నాలుగో స్తంభంగా సూచించబడే మీడియా స్వేచ్ఛను భంగం కలిగించడం సరికాదన్నారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న విద్వేశ పూరిత రాజకీయాల్ని ఎండగట్టాలని ప్రజల్ని కోరారు. రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పి అధికార అహంకారాన్ని దించుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కుమార్, రవీందర్, బాలకృష్ణ, శ్రీకాంత్, సురేష్, వరప్రసాద్, వెంకటేష్, నరేష్, అరుణ్ సంతోష్ మణికాంత్ పాల్గొన్నారు.

59 జీవో డబ్బులు కట్టిన బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

- తహశీల్దార్ కి వినతిపత్రం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

59 జీవో డబ్బులు కట్టిన బాధితులకు వెంటనే న్యాయం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత వారాల వెంకటయ్య అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో 59 జీవో ప్రకారం విచారణ చేసిన ఇళ్ల కు డిమాండ్ డ్రాఫ్ట్ సైతం కట్టారని ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని దీంతో డిమాండ్ డ్రాఫ్ట్ కట్టిన వారు ఆవేదన చెందుతున్నారన్నారు.ఈ మేరకు తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశామని, తహశీల్దార్ సానుకూలంగా స్పందించింది పది రోజుల్లో నోటీసులు అందజేసి న్యాయం చేస్తామని చెప్పారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, సత్తిబాబు, వీరారెడ్డి, దిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లివ్వాలి



నవతెలంగాణ- సదాశివపేట

సిద్దాపూర్, మక్దుమ్ నగర్ కాలనీలో నివాసాలు ఏర్పాటు చేసుకొని పొజిషన్లో ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని స్థానిక తహసీల్దార్ సరస్వతికి సీపీఐ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పీ.వినోద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. పొజిషన్లో ఉన్న వాళ్లకు పోసిషన్ పట్టాలు అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి సాధిఖ్అలి, మోయిన్, ఎండి యాకూబలి, పూలమ్మ,మంగమ్మ పాల్గొన్నారు.

నేడే మంత్రి హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ- జహీరాబాద్:జహీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి హరీష్ రావు శనివారం పర్యటిస్తారని ఎమ్మెల్యే మాణిక్యరావు తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఝరాసంఘం మండలంలోని నిమ్స్ ప్రాంతంలో ప్రత్యేక హెలికాప్టర్లో వచ్చి దిగుతారన్నారు. ఝరాసంగం మండలంలో రోడ్డు వైండింగ్ పనులకు శంకుస్థాపన, ఈదులపల్లి గ్రామంలో పట్టాల పంపిణీ , జహీరాబాద్ మండలంలో మాజీ శాసనసభ్యులు బాగన్న విగ్రహావిష్కరణ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ తో పాటు స్థానిక భాగారెడ్డి స్టేడియంలో బహిరంగ సభ కార్యక్రమాలుంటాయని తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-జోగిపేట

12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు శుక్రవారం జోగిపేటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలను అందించారన్నారు. ఆశాల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. అదనపు పనులు చేయించుకుంటున్న ప్రభుత్వం పనికి తగిన కనీస వేతనం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. సమస్యలన్నింటినీ పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, జిల్లా సహాయ కార్యదర్శి సంగీత, నాయకులు మరియమ్మ, గంగమ్మ, రేణుక, శిరీష, మానెమ్మ, సంతోష, పరంజ్యోతి నందిని, లావణ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ - గుమ్మడిదల

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గుమ్మడిదల మండల కేంద్రంలో శుక్రవారం రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఆశా వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ కనుసైగల్లో విధులు నిర్వహిస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో 12 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ ఆరోగ్యాన్ని కుటుంబాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు తమ సేవలను అందించామని గుర్తు చేశారు.

శివాజీ విగ్రహావిష్కరణ





నవతెలంగాణ- జిన్నారం

ధీరత్వానికి, లౌకికవాదానికి నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్తూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సంకల్పంతో నియోజకవర్గ వ్యాప్తంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు,వ్యక్తిత్వం ఆదర్శవంతమైనవన్నారు. అనంతరం కాజీపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, గాంధీ మహాత్ముడు విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, సర్పంచులు సత్యనారాయణ, జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ, ప్రముఖ కళాకారుడు బిత్తిరి సత్తి, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పటాన్ చెరు

మండల పరిధిలోని ఐనోలు గ్రామ చౌరస్తాలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంద్రేశం గ్రామ అభివృద్ధికి జీవిఆర్ ఎంటప్రైజెస్ చేయూత

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

ఇంద్రేశం గ్రామ అభివృద్ధికి జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సహకారంతో రూ.3 కోట్లా 46 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పల్లెలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సర్పంచ్ నరసింహులు ఉప సర్పంచ్ శివ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సుభాష్, పంచాయితీ పాలకవర్గం సభ్యులు దుర్గారెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రూ.10.50 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

- అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి
- మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి
- అమీన్పూర్ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం





నవతెలంగాణ-అమీన్ పూర్

మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అమీన్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు సమావేశ మందిరంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టనున్న పది కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సభ్యులు సమస్యలపై సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు నిర్వహణ పారిశుద్ధ్య పనులు హరితహారం వంటి అభివృద్ధి పనులపై సభ్యులు పలు తీర్మానాలను చేశారు. అనంతరం చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అమీన్పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు వెంకటరమణ ప్రవీణ్, ఆర్వో మేనేజర్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలు మత్స్య సంఘాలకు సంఘాలకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్ జిన్నారం మాజీ ఎంపీటీసీ అంత రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎంపీపీ అసహనం

జిన్నారంలో చేప పిల్లల పంపిణీకి సంబంధించిన అంశంలో పేరుకే ఉచిత పంపిణీ కానీ మత్స్య సంఘాల, మత్స్యకారులు 15 వేల నుంచి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తే కానీ చేప పిల్లలు అందే పరిస్థితి లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. అది కూడా చెల్లించిన డబ్బుకు చేప పిల్లల సైజుకు పొంతనలేదని, మత్స్యకారులకు కావలసిన అన్ని చేప పిల్లలు అందలేకపోతున్నాయంటూ ఆయన రుసరుసలాడారు.

గ్రామ ప్రజల క్షేమమే తమ ధ్యేయం

- మాజీ ఉప సర్పంచ్ ఎం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామ ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని మాజీ ఉపసర్పంచ్ ఎం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుమ్మడిదల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఎలాంటి ఆపదలు వచ్చినా కుటుంబంలో ఒకరిగా ఉంటూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. తనకు ఏ పదవులు లేకున్నాప్పటికీ ప్రజల సంక్షేమమే ముఖ్యమని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సేవ చేసుకుంటానన్నారు. పదేళ్లుగా ప్రజలకు సేవ చేయడంలో ముందువరుసలో ఉన్నామని ఎప్పటికీ ఉంటామన్నారు. జీవితంలో ప్రతి మానవుడు తోటి ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తుండాలని అప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ యువసేన సభ్యులు ఉన్నారు.

మైనారిటీల రక్షణ కోసం పోరాటం

- 14న జహీరాబాద్‌లో జమైతుల్ ఉల్మా సమావేశం
- జమాయితుల్ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- హాఫీస్ పీర్ సాబీర్ సాహెబ్



నవతెలంగాణ- జహీరాబాద్

మైనారిటీలు ఎన్నో రకాలుగా అనగదొక్కబడుతున్నారని లౌకిక భారతదేశంలో ఇది మంచి పరిణామం కాదని జమైతుల్ ఉల్మా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి హాఫేస్ పీర్ సాబీర్ సాబ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జేజే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అట్టడుగు వర్గాలకు చెందిన మైనారిటీలు ఎన్నో రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు మైనారిటీల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం జమైతుల్ ఉల్మా ఎన్నో పోరాటాలు చేస్తుందన్నారు. పోరాటాల ఫలితంగానే తెలంగాణలో నాలుగు శాతం రిజర్వేషన్ సాధించబడిందన్నారు. మైనార్టీలు ఏ పార్టీకి పక్షపాతిగా లేరన్నారు. మైనారిటీలకు రక్షణ కల్పించి, హక్కులను కాపాడడం కోసమే సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. నల్గొండ జిల్లాలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తే అక్కడ 60 వేల మంది మైనారిటీలు సభలో పాల్గొన్నారని పేర్కొన్నారు. రెండవ సభ ఈ నెల 14న జహీరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు వికారాబాద్, రంగారెడ్డి నుండి భారీ సంఖ్యలో మైనారిటీలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని పార్టీలు మైనారిటీల ఓట్లు మాకు అవసరం లేదంటున్నాయని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. అలాంటి వారికి సమాధానం చెప్పాల్సినటువంటి సమయం ఆసన్నమైందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్‌కు రక్షణ కల్పించాలన్నారు. ప్రతిపక్షాలు, అధికార పార్టీ ఏవైనా సరె మైనారిటీల గురించి ఆలోచించాలన్నారు. తెలంగాణలో ఎస్సీ ఎస్టీల కంటే మైనార్టీలే వెనుకబడి ఉన్నారనే విషయాన్ని అనేక నివేదికలు తెలిపాయన్నారు. మైనార్టీల రక్షణ కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా మైనార్టీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశంలో మసీదులు, మందిరాలు, గురుద్వారాలు, చర్చిలను కూల్చే ముందు ఆయా సంస్థల వారికి సమాచారం ఇవ్వాలని, అందుకు చట్టం తీసుకురావాలని కోరారు. ఆయా ప్రార్థన మందిరాల్లో ప్రార్థనలను చేయిస్తున్నటువంటి పూజారిలు ,ఇమామ్, మోజం, పాస్టర్లకు జీతంతో పాటు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు రుణాలు ఇవ్వాలన్నారు. జహీరాబాద్ సభ అనంతరం నిజామాబాద్, కరీంనగర్లలో కూడా బహిరంగ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో స్థానిక జమైతుల్ ఉల్మా నాయకులు మహమ్మద్ అక్బర్, ఆఫీస్ ముజీబుర్ రెహమాన్, మహమ్మద్ ఖదీర్, ఆఫీస్ మొహమ్మద్ సుబూర్, మహమ్మద్ మాజీద్‌ పాల్గొన్నారు.

స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు



నవతెలంగాణ-సంగారెడ్డి

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ బకాయిలను బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం వెంటనే జమ చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు, స్వీపర్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట 14 రోజులుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు, స్వీపర్లు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, స్వీపర్లందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. సమస్యలు పరిష్కారం కావాలంటే విధులు బహిష్కరించి సమ్మెకు తరలి రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడి బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. వంటలు చేస్తున్న మహిళా కార్మికులకు రూ.3 వేల చెల్లిస్తామని సీఎం చెప్పినా ఇప్పటికీ అమలు కావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గోపాల్, అంజమ్మ, గలెమ్మ, జ్యోతి, లలిత, మనెమ్మ రాములు, లక్ష్మి పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవు

- తాము చేపట్టిన సంక్షేమ పథకాలే తమను మళ్లీ గెలిపిస్తాయి
- ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలించండి
- ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ- పుల్కల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేయాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 60 సంవత్సరాలు తెలంగాణను దోచుకున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అధికార దాహంతో రెండు పర్యాయాలు ఓటమి పాలైన దామోదర్ రాజనరసింహ ఇప్పుడు తన కూతురు అయిన త్రిషను రంగంలోకి దించి కొత్త నాటకం మొదలు పెట్టడం ఎంతవరకు సమంజసంమన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అధికారం చేపట్టి అక్కడి ప్రజలకు ఎలాంటి న్యాయం చేస్తున్నారో ఇప్పటికే పలు దినపత్రికల్లో సోషల్ మీడియాలో ప్రచారం అవుతుందన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందన్నారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీని అరికట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని బై పాస్ రోడ్డు బసవేశ్వర విగ్రహం వద్ద జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన గల హౌసింగ్ బోర్డ్ కాలానికి చెందిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీ అవుతున్నందున వెంటనే మరమ్మతులు చేయాలని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు నీరు రోడ్డు పై చేరి రోడ్డు కుంట మాదిరైందన్నారు. మురుగు నీటి దుర్వాసన వల్ల రోడ్డు పై ప్రయాణసం చేసే వారికి ఇబ్బందిగా మారిందన్నారు. మురుగు నీటి వల్ల రోడ్డు మొత్తం గుంతలు పడి వాహన దారులకు, పాదాచారులకు రాక పోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. స్థానికంగా బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం పై స్థానిక కౌన్సిలర్, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌లకు సమాచారం ఇచ్చిన స్పందన లేదన్నారు. వెంటనే జిల్లా మంత్రి హరీష్ రావ్, జిల్లా కలెక్టర్ స్పందించి కొత్త పైప్ లైన్ కొరకు నిధులు మంజూరు చేసి బై పాస్ రోడ్డు సర్వీస్ రోడ్డు దగ్గర ఉన్న పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

నవతెలంగాణ- జహీరాబాద్

బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని షద్కర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైల్వే బోర్డ్ మెంబర్ షేక్ ఫరీద్ తెలిపారు. జాబ్‌మేళా నిర్వహించే సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ మాట్లాడుతూ బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేళాకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు , ఎంపీ బీబీ పాటిల్ , స్థాక ఎమ్మెల్యే కే. మాణిక్ రావు , జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్ , భూపాల్ రెడ్డి , టీఎస్ఐడీ సిచైర్మన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, బెవరేజ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, గిడ్డంగుల శాఖ చైర్మన్ బిక్షపతి స్వామి, సీడీసీ చైర్మన్ పాల్గొంటారని తెలిపారు. జాబ్ మేళాలో 50 పైగా పెద్ద కంపెనీలు పాల్గొంటాయన్నారు. టాటా మోటార్స్, ఐఫోన్ సంస్థ, ఎయిర్టెల్, అపోలో గ్రూప్స్, మోటోరోలా, ఐసీఐసీఐ బ్యాంక్, వరుణ్ మోటార్స్, హెచ్డిఎఫ్సి, టెక్ ఫైండర్, 7టెక్ ఐటీ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ- మునిపల్లి

మండలంలోని లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అమినోద్దీన్ శుక్రవారం తన సొంత నిధులతో విద్యార్థులకు ఇంగ్లీషు నోట్ పుస్తకాలు, వర్క్ షీట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అమినోద్దిన్ మాట్లాడుతూ ఆంగ్ల భాషకు సంబంధించి చేతిరాత నైపుణ్యాల అభివృద్ధికి వర్క్ షీట్లు రాత పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, ఇర్ఫాన్, యూనుస్ అహ్మద్, యాదగిరి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

పంట రుణాలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో రైతు వేదికలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీ, పంట లోన్ రెన్యువల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ పంట రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. రైతులు పంటల రుణాలు విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకు వారిని, వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా రుణమాఫీ పొందిన వారు తమ లోన్ అకౌంట్‌ను రెన్యువల్ చేసుకొని లబ్ది పొందాలన్నారు. తర్వాత రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, రైతులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

3

శనివారం | 07 అక్టోబరు 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మెదక్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సిద్ది రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మృతిని స్వగ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద రూ.20 వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంజా గౌడ్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి



నవతెలంగాణ-టేక్మాల్

నిత్యం ప్రజలు మధ్యన ఉంటున్న నిరంతరం పనిచేస్తున్న మరోసారి నన్ను దీవించాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కాదులూర్ తండా, శర్మన్ కుంట , బర్రింకలకుంట తండా, కడీల బై తాండ, నాలోని గిరిజన కమిటీ హాల్ భవనాలకు శంకుస్థాపన చేసిన అనంతరం టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం ప్రజల అవసరాలను తెలుసుకొని ఏది కావాలో అది చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. యువతను ప్రోత్సహించడం కోసం క్రీడలకు సంబంధించిన కిట్లను సామాగ్రిలను అందించారు. మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఆర్ ఐ సాయి శ్రీకాంత్, ఎంపీడీవో తాజుద్దీన్, ఎంపీపీ అధ్యక్షురాలు చింత స్వప్న రవి, మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భిక్షుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, రైతు సమన్వయ అధ్యక్షులు మండల రాజయ్య, జిల్లా నాయకులు బసంతారావు, పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ విక్రం గౌడ్, నాయకులు సలీం సలావుద్దీన్, గోవింద్ చారి, లు ఉన్నారు.

విద్యుత్ ఘాతంతో రైతు మృతి



- గణ్య తండాలో ఘటన

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని గణ్యా తాండకు చెందిన గుగ్లోత్ బన్య (47) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు . కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం రాత్రివేళ బన్య వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు వ్యవసాయ బోరు పనిచేయకపోవడంతో స్టార్టర్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసిన కుటుంబ సభ్యులు విద్యుత్ ఘాతంతో మృతి చెందాడని తెలిపారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతర కృషి



- బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మహిళల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఎంతగానో కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేయడంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. మహిళల పేరుతోనే గృహలక్ష్మి డబుల్ బెడ్రూంలు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు , మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్, తహసీల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు కుంట్ల రాములు, నరేష్ విట్టల్ గౌడ్, శంకర్ గౌడ్, పున్నయ్య ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలు నిర్వహించి రైతులకు ఈకేవైసీ



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జప్తి శివనూర్, వల్లూరు గ్రామాలలో క్యాంపులు నిర్వహించి రైతులతో ఈకేవైసీ చేయించామని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. 14వ విడత పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయాలంటే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని, లేకపోతే వచ్చే నెలలో ఖాతాలలో వేయబోయే 14 విడత పీఎం కిసాన్ డబ్బులు వారి ఖాతాలలో జమ కావన్నారు. రైతులు ఏఈఓ వద్దకు వెళ్ళిగాని, మీసేవలలోగాని ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. మండలంలో మొత్తం 2871 మంది రైతులకుగాను 2670 మంది ఈకేవైసీ చేయించుకోగా ఇంకా 201 రైతులు మిగిలి పోయినారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విజృంభన, దివ్య, రైతులు పాల్గొన్నారు.

8న హైదరాబాదులో ముదిరాజ్ గర్జన

నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్‌లో 8న జరిగే ముదిరాజ్ మహా గర్జనకు ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల ముదిరాజ్ సంఘం సభ్యులు కోరారు. మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలోనీ పెద్దమ్మ గుడి ప్రాంగణంలో శుక్రవారం ముదిరాజ్ మహాసభ గర్జన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులు నాటి నుంచి నేటి వరకు అడుగడుగునా అవమానాలకు గురవుతున్నారన్నారు. ముదిరాజులను ఏ గ్రూపులో చేర్చాలని కోరారు. ముదిరాజులు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని ముదిరాజులకు అసెంబ్లీ ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికలలో అధిక సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, గోపరి నరసింహులు, పంజా మహేందర్, జాల పోచయ్య మాసుల సిద్ధ రాములు, భరత్, బోయిని చంద్రం, నార్లాపూర్ ఉపసర్పంచి సంజీవులు, పంజా బాబు,గేరిగంటి బాబు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలో మహనీయుల విగ్రహాలను శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. మెదక్ మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ క్రీశే.సోమలింగం గౌడ్ విగ్రహాన్ని, కీశే. కామ్రేడ్ కేవల్ కిషన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మెదక్ పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలో ఉన్న డివైడర్ల వద్ద వివిధ చోట్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహానుభావుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఉమర్, నాయకులు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడాకారులుగా ఎదగాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దామనే ఆలోచనతో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తున్నట్లు సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి (బుల్లెట్ రాజు) పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూచారం గ్రామంలో యువతకు క్రీడా కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే ప్రాజెక్ట్ షైన్‌వన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఆదా కోసం చేపట్టిన ఎల్ఈడి బల్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతోపాటు యువతకు క్రీడా కిట్లను అందజేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని మతాలను గౌరవిస్తూ వారి పండుగలకు నూతన వస్త్రాలను అందిస్తూ వారి కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు డి నరేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు మహేష్, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు మహిళా గ్రూపుల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

12వ రోజు కొనసాగిన సమ్మె





- పలు ప్రాంతాల్లో ఆశాల రాస్తారోకో
- ఆశాలను చిన్నచూపు చూసిన మంత్రి హరీశ్ రావు
- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- సీఐటీయు జిల్లా కార్యదర్శి బసవరాజ్

నవతెలంగాణ-మెదక్

తమ హక్కుల సాధన కోసం సీఐటీయు ఆధ్వర్యంలో గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు శుక్రవారం రోడ్డెక్కారు. మెదక్ పోస్ట్ ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు ర్యాలీగా వెళ్ళి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి నచ్చజెప్పి పరిస్థితిని అదుపుచేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి బసవరాజ్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సావిత్రి మాట్లాడుతూఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని గత 12 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో పేదలకు అనేక రకాలుగా వెట్టిచాకిరి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుందన్నారు. మెదక్ పర్యటన సందర్భంగా మంత్రి హరీష్ రావును కలిసి ఆశాలకు గౌరవ వేతనం కాకుండా ఫిక్స్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని అడగడం జరిగిందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఫిక్స్ వేతనాలు రాష్ట్రంలోనే ఆశ వర్కర్లకు ఇస్తున్నామని మంత్రి ప్రగల్భాలు పలికారున్నారు. గౌరవవేతనం సరిపోవడం లేదని, ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి, అమలు చేయాలన్నారు. ఎవరైనా ఆశ వర్కర్ చనిపోతే కనీస ప్రమాద బీమా రూ.50 వేలు ఇవ్వాలని, కనీస సౌకర్యాలు ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని హరీష్ రావు దృష్టికి తీసుకెళితే ఆశాలను చిన్నచూపు చూస్తూ పట్టించుకోకుండా వెళ్లిపోయారని అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడీలతో చర్చలు జరిపినట్లు ఆశాల సమస్యలపైన యూనియన్ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ దిగివచ్చే వరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలను, మంత్రులను తిరగనియ్యకుండా ఎక్కడికక్కడ జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు మంజుల, స్వప్న, స్వరూప, పద్మ, రేణుక తదితరులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఆశాలు శుక్రవారం కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఆశ వర్కర్లు పట్టణ స్థాయిలో స్థాయిలో, క్షేత్రస్థాయిలో పేదలకు అనేక రకాలుగా వెట్టిచాకిరి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుందన్నారు. మెదక్ పర్యటన సందర్భంగా హరీష్ రావును కలిసి ఆశాలకు గౌరవ వేతనం కాకుండా ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని అడిగితే ఏ రాష్ట్రంలో కూడా ఎక్కడ కూడా ఇవ్వలేని ఎక్కువ ఫిక్స్ వేతనాలు మన రాష్ట్రంలోనే ఆశ వర్కర్లకు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికారన్నారు. ఈ కార్యక్రమంలో వసంత, శ్యామల, కవిత, రాములమ్మ, జ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తాం



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పంజా మహేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం జిల్లా అధ్యక్షుడు కంటారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారని, కానీ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారన్నారు. కొంత మంది మండలంలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందని ప్రకారం చేస్తున్నారని, అవేమీ పట్టించుకోవద్దన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించి మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాత్రిక మారుతి, అందే స్వామి, ఎండి నసీరుద్దీన్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య, బోయిని చంద్రం, కుమ్మరి సిద్ధ రాములు, రామావత్ వినోద్, రాజు, ధరావత్ విట్టల్, కాకి రాజయ్య, పంజా బాబు, సులేమాన్, కరుణాకర్, ఉపసర్పంచ్ నరసింహులు, గోపాల్, చలిమేటి నరేందర్, సామల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు కలిసి పనిచేస్తేనే గౌరవం



- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి స్వామి ముదిరాజ్

నవతెలంగాణ-కౌడిపల్లి

రాష్ట్రంలో ముదిరాజులంతా కలిసిమెలిసి ఉంటూ ముందుకు వెళ్తేనే అనుకున్నది సాధ్యమవుతుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలం రాజి పేటలో ముదిరాజ్ సంఘం భవనానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహకారంతో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజులంతా ఐక్యంగా ఉంటూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ముదిరాజ్‌లు ఐక్యంగా పనిచేస్తూ గ్రామీణ స్థాయిలో కూడా అడుగులు వేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తేనే ముదిరాజ్‌లకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను గుర్తించినప్పుడే ముదిరాజ్‌లకు గౌరవం దక్కుతుందన్నారు. గ్రామస్థాయి ముదిరాజులంతా కలిసిమెలిసి ఉండి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాండ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు గాండ్ల చెన్నయ్య, కార్యదర్శి మన్నే లక్ష్మీ నరసయ్య మాజీ అధ్యక్షుడు సుంకే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బొంచ నాగభూషణం, గాండ్ల సత్యనారాయణ, కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ ముదిరాజ్, గ్రామ సర్పంచ్ లింగం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ మాధవి శివ, అశోక్ గౌడ్, ముదిరాజులు ఉన్నారు.

పోషకాహార సమస్యల నివారణకు సీఎం అల్పాహార పథకం





- విద్యార్థుల హాజరుశాతం మెరుగుపడే అవకాశం
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు పోషకాహారం లభిస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షాలు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్ అల్పాహారం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా జిల్లాలో 897 బడులలో 84554 మంది ఎంపీ, జెడ్పీ, ప్రభుత్వ డే స్కూలు విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని, నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. విద్యార్థులకు సంక్షేమం కోసం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. ఉపాధ్యాయుల ఆనందం విద్యార్థి ఎదిగినప్పుడేనని, చదువుతో పాటు సంస్కారం నేర్చుకొని భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. పదవతరగతి పరీక్షల్లో పదికి పది సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతారని, అర్ధాకలితో పాఠశాలకు రావడంతో ప్రార్థనా సమయంలో నిరసించిపోతారని తెలిపారు. అలాంటి విద్యార్థుల కోసం అల్పాహార పథకం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత అకాడమీ ప్రారంభంలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించుకోడం జరిగిందన్నారు. మనఊరు -మనబడి కార్యక్రమాల బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, మార్కెటింగ్ చైర్మన్ విజయపాల్, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, డీఈఓ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ ఆర్డీవో రాజేశ్వర్, సిడిపిఓ స్వరూప, సహాయ సిడిపిఓ వెంకటరమణ, వైద్య శ్రీనివాస్ శర్మ, ఎంఈఓలు, ఉపాధ్యాయులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుమ్మరలకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలి



- కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చిలిపిచేడ్

జిల్లా కేంద్రం మెదక్‌లో కుమ్మర కురస్తులకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని మెదక్ జిల్లా కుమ్మర కులస్థులో కోరారు. ఈ మేరకు ఆ సంఘ అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకరయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కుమ్మర కులస్తులకు వృత్తి నైపుణ్య శిక్షణ కొరకు మట్టి పాత్రల తయారీ కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. కుమ్మర కులస్తుల వృత్తి శిక్షణ కొరకు భవనం నిర్మించి, విద్యుత్ యంత్రాలను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, జిల్లా కోశాధికారి మల్లేష్, ఉపాధ్యక్షుడు గోపాల్, జిల్లాకు చెందిన కుమ్మర కులస్తులు, ఈ యాదగిరి, మహేష్, చిలిపిచేడ్ మండల కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



- సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు
- మిషన్ భగీరథ కార్మికుల ధర్నా రాస్తారోక్

నవతెలంగాణ-నర్సాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ తీసుకువచ్చి అందులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో మిషన్ భగీరథ కార్మికులు సీఐటీయూ ర్యాలీ నిర్వహించి ధర్నా రాస్తారోక్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు చాలీ చాలని జీతాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే గొప్ప పథకంగా గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. నర్సాపూర్ భూరత్న కాన్సెషన్ యాజమాన్యం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఉంటూ వేతనాలు పెంచకుండా కార్మికులను వేధిస్తోందని మండిపడ్డారు. నర్సాపూర్ కేంద్రంగా 9 మండలాలు, 524 గ్రామాలలో నీరు అందిస్తున్న కార్మికులకు కనీసం పెట్రోల్ ఖర్చులు కూడా ఇవ్వడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున్న ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాబయ్య, స్వామి, సురేష్, సంతోష్, నర్సింలు, కృష్ణ, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



- రక్తదానం చేసిన వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం కంటే మించిన గొప్ప దానం లేదని తూప్రాన్ సిఐ శ్రీధర్, మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణలు సూచించారు. తూప్రాన్ పట్టణ పరిధి అల్లాపూర్ శివారులోని టోల్ ప్లాజా వద్ద గల జి.యం.అర్ హైవే సంస్థలో ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంలో నిర్వహించే దాన్ ఉత్సవ్ (జాయ్ ఆఫ్ గివింగ్ వీక్) కార్యక్రమంలో భాగంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నాంపల్లి బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి వారికి ప్రశంస పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం చేసిన వారిని ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేయాలన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదనం మరొకటి లేదని తెలుపుతూ రక్తదానం చేసిన వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని తెలిపారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ రావు, ప్రవీణ్, సతీష్ కుమార్ పట్నాయక్, నీలేష్, చరణ్ కుమార్, ఈశ్వర్ రావు, జీవన్ కుమార్ మరియు ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, టోల్ ప్లాజా మేనేజర్ పూజారి, ఏరియా హాస్పిటల్ నాంపల్లి డాక్టర్ శ్రీలత, బ్లడ్ బ్యాంకు సూపర్వైజర్ రవికుమార్, పాల్గొన్నారు.

కులవృత్తిదారులు మరింత ఆర్థికంగా ఎదగాలి



- మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. కుల వృత్తిదారులకు ప్రభుత్వం నుంచి బీసీ బంధు కింద మంజూరైన చెక్కులను శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కులవృత్తిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 468 మంది కుల వృత్తి దారులకు బీసీ బంధు కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని, రానివారు నిరుత్సాహ పడవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని కులవృత్తిదారులు మరింత ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా , అడిషనల్ కలెక్టర్ రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జడ్పిటిసి లు పబ్బ మహేష్ గుప్తా, బాబ్యా నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీవో మార్టిన్ లూథర్ బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గుప్తా, పంబల బిక్షపతి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని జెడన్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్, దత్తత గ్రామం గౌతాజిగూడలో తెలంగాణా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డితో కలిసి 37 మంది లబ్దిదారులకు 75 గజాల చొప్పున స్థలాలకు సంబంధించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, సునీత లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు నందిస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. రైతుబంధు రైతు భీమా లాంటి పథకాలతో రైతుల సంక్షేమానికి పాటుపడుతుందని సూచించారు. అలాగే సర్వమత సమానత్వంతో ప్రతి ఒక్కరికి వారి పండగలకు నూతన వస్త్రాలను అందిస్తున్నారన్నారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను పంపిణి చేశారు. అలాగే జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారా గౌడ్, ఎంపీడీవో యాదగిరి రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు మహేష్, కో ఆప్షన్ సభ్యులు లాయక్, వీరేశం, సర్పంచ్ వేంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పంచమి రేణు కుమార్, నాయకులు చింతల ఆనంద్ ,ఇర్ఫాన్, ముస్తఫా, మండల అధికారులు వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల గూర్చి రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రైతులందరికీ ఆయిల్ పామ్ తోటల గూర్చి సబ్సిడీ తోటి వినియోగించుకోవాలని ఏఈఓ గణేష్ తెలిపారు. పిఎం కిసాన్, తదితర పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల అందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి కరోబర్ రమేష్ రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ ఆశాల నిరసన



- న్యాయమైన డిమాండ్ల కోసం 12 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశాలు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఆశాలు చేస్తున్న సమ్మె 12 వ రోజు సందర్భంగా శుక్రవారం బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శారద మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి,శ్యామల, మంజుల, శారద, నాగరాణి, అనిత, బాబాయ్, చంద్రకళ, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
శనివారం | 07 అక్టోబరు 2023 | www.navatelangana.com

జాలపల్లిలో రూ.34 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు

నవతెలంగాణ-మద్దూరు



దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో 34 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్‌తో కలిసి, జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, నిధులు కేటాయించినట్లు ఆమె తెలిపారు, గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆమె తెలిపారు. ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, ఉప సర్పంచ్ రాగుల సంపత్, వార్డు సభ్యులు, నాయకులు సత్తయ్య, వెంకటేశ్వర్లు, సాగర్, పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి బీఆర్ఎస్ పెద్దపీట

నవతెలంగాణ-బెజ్జంకి



దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మహిళారోగ్యానికి తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తోటపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారం,గ్రామ పంచాయతీ కార్యలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ నర్సింగ రావు పంపిణీ చేశారు. ఈ ఎంపీటీసీ లక్ష్మి,ఉప సర్పంచ్ మమత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

నవతెలంగాణ- గజ్వేల్



క్రీడాకారులను ప్రోత్సహించాలని గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బయ్యారం గ్రామంలో వాలీబాల్, క్రికెట్ కిడ్స్, ఎక్సర్సైజ్ సామాగ్రి, టెన్నిస్ కాయిడ్, టీ షర్ట్స్ తదితర ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతి యువతులను క్రీడారంగంలో ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడాకారులకు పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, ఉపసర్పంచి ఆరోగ్యం, మండల యూత్ అధ్యక్షులు కుమార్, మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు బాబు మోహన్, గ్రామ యూత్ నాయకులు సాయి కృష్ణ, తాలుక సత్తి, తలారి భాస్కర్, కోఆప్షన్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాబోవు అసెంబ్లీ ఎన్నకల్లో యువత, ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియెగించుకునేందుకు సిద్దంగా వుండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి బేన్ షాలోమ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామం నుంచి హుస్నాబాద్ వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఆర్ ఐ రాజు నాయక్, ఏపీఎం శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ అంశాలు మహిళలకు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-నంగునూరు



శిక్షణలో నేర్చుకున్న అంశాలు జీవితంలో ఎంతో ఉపయోగపడుతాయని గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మహిళలకు రెండవ విడత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి చొరవతో శిక్షణ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల చారి, నాయకులు దేవేందర్ రెడ్డి, కుట్టు శిక్షణ కేంద్రం టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మర్కుక్



దేశంలో అభివృద్ధిలో దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అగ్రగామి నిలిచిందని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ దాస్ గౌడ్, చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు అశోక్ లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్ గ్రామపంచాయతీ పాలకవర్గం, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ, బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వయించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేదలకు చేయూతను అందించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం నుండి లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, గ్రామపంచాయితీ పాలక వర్గం, బీ ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గ్యార మల్లేష్, గ్రామ రైతు బందు సమితి అధ్యక్షుడు జాలని బాల నర్సయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు, ప్యాక్స్ డైరెక్టర్ సంజీవులు,గ్రామ కో ఆప్షన్ సభ్యులు గుర్రాల సురేష్ ,గుడాల శేఖర్ గుప్తా,నాయకులు తోట సత్తయ్య,జయరామ్,బాలకృష్ణ,ఆంజనేయులు,నరేష్, మహిళలు ,గ్రామస్థులు తదితరులున్నారు.

గజ్వేల్‌లో అభివృద్ధి శరవేగం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి చెరవేగంగా జరుగుతుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలంలో అక్కారం, దాతర్ పల్లి , శ్రీగిరిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ 430 కోట్ల నిధులతో చేపట్టిన, చేపట్టవలసిన అభివృద్ధి పనులను శంకుస్థాపన ప్రారంభోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, సర్పంచులు బాలచంద్రం, లక్ష్మణ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు మధు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-మద్దూరు



యువత క్రీడల్లో రాణించాలని దూళ్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో ఆటలు ఆడుకునేందుకు యువతకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. యువత క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకొని క్రీడాకారులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు మధు, రేషన్ డీలర్లు రమేష్, రమేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల ఆరోగ్యం, పెరుగుదలకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం

- జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ
- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రము తెలంగాణ రాష్ట్రం అని, సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా ఉదయం విద్యార్థుల కడుపు నిండుతుందని, విద్యార్థుల ఆరోగ్యం, పెరుగుదలకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం మెరుగుపరుస్తుందని జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సులు అన్నారు. మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు పట్టణ ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌తో కలసి వారు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ప్రవేశపెట్టడం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం కూడా పెరుగుతుందన్నారు. పిల్లలకు పోషకాహారాలు సక్రమంగా అందుతాయని, తరగతి గదిలో వారి ఆకలిని కూడా నివారిస్తుందన్నారు. మంత్రి హరీశ్ రావు సహకారంతో పాఠశాలను సిద్దిపేట పట్టణానికే వన్నె తెచ్చే విదంగా నిర్మించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి ఖోఖోలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయశ్రీ, రేణుక అనే విద్యార్థులను బహుమతులు అందించి, అభినందించారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా పాఠశాలోని సుమారు 800 మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, ఎంఈఓ యాదవ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ బెనిఫిట్స్ కోసమే డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

- 14 వేల దరఖాస్తులకు 10 వేల లర్నింగ్ లైసెన్సులు

నవతెలంగాణ-దుబ్బాక



మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లాధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో సామాజిక బాధ్యతగా యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను అందజేశారని బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంతోమంది యువత రోడ్డు ప్రమాదాలకు గురై గాయాల పాలవడం కొన్ని సందర్భాల్లో మరణించడం జరుగుతుందని ఎంపి దృష్టిలో పడిందన్నారు. ఇలాంటి ఘటనల్లో చాలావరకు 'డ్రైవింగ్ లైసెన్స్‌లు లేక వీరికి యాక్సిడెంట్ బెనిఫిట్స్' పొందలేకపోతున్నారని, వారి కుటుంబాలకు భరోసా నింపాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టాడని స్పష్టం చేశారు. ఎంపీ తన సొంత ఖర్చులతో ఇప్పటివరకు 10 వేల మందికి లర్నింగ్ లైసెన్సులు ,4 వేల మందికి హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దుబ్బాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ మాట్లాడుతూ, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మానవతా దృక్పథంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అచ్చుమాయిపల్లి ఉపసర్పంచ్ దేవరాజ్ ముదిరాజ్, బీఆర్ఎస్ వి దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడు దిలీప్ రెడ్డి, బీఆర్ఎస్ 10 వ వార్డ్ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్, బీఆర్ఎస్‌వై మండల యూత్ ఇన్చార్జ్ అంబటి జగన్ గౌడ్,బి.ఆర్.ఎస్.వి నాయకులు పున్న శివ, మల్లుగారి ప్రేమ్, పర్శరాములు, సాగర్, బండారి రమేష్, అజయ్, రమేష్ రెడ్డి, పలువురున్నారు.

దేశానికే ఆదర్శంగా గజ్వేల్ గ్రామాలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామాల రూపు రేఖలు మార్చిన దార్శనికుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటిసి వంగ మల్లేశం, మండల అధ్యక్షుడు బెండే మధు రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి , సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి , సీనియర్ నాయకులు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి తో కలిసి నూతనంగా నిర్మించిన ఫిషరీష్ బిల్డింగ్, విలేజ్ మార్కెట్ హాట్, ఔట్ పేషేంట్ విభాగం సంబంధించి అదనపు గదులు, కుర్మా సంఘం రజక సంఘం బిల్డింగ్ లు ప్రారంభోత్సవం కార్యక్రమం రెడ్డి సంఘం, గౌడ సంఘం, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి గాను శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ , మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, భారస నాయకులు ప్రభాకర్,మోహన్ బాబు, రామ గౌడ్, సాకలి శ్రీనివాస్, నాంపల్లి, బాలయ్య, అయ్యాలం, భిక్షపతి , ఎల్లయ్య అడేవు శ్రీనివాస్, సంతోష్, ఉప సర్పంచ్ చంద్రకళ, ప్రభాకర్, ఆయా కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆడబిడ్డకు పట్టుచీర.. రైతన్నకు గొడుగు

- నియోజకవర్గ వ్యాప్తంగా చీరలు, గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బిజెపి కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు చీర, గొడుగు అందిస్తున్నారు. బతుకమ్మ పండుగ ఆడబిడ్డలకు పట్టు చీరలు పంపిణీ చేశారు. చీరలు తీసుకున్న మహిళలు మురిసిపోయారు. అలాగే గొడుగు తీసుకున్న రైతులు వానకు చాలా పని చేస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రఘునందన్ రావు చిత్రపటంతో పాటు బిజెపికి సంబంధించిన. కమలం పువ్వు గుర్తుతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షా దేశ అధ్యక్షుడు నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చిత్రపటలతో తయారుచేసిన గొడుగులను బ్యాగులను పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. సాధారణ ఎన్నికల సమయం దగ్గర పడ్డా కొద్దీ, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు పట్టు చీర రైతన్నలకు వాన నుంచి రక్షణ కోసం గొడుగు అందిస్తున్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని మహమ్మద్ షాపూర్, కోనా పూర్ గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ఇంటింటికి తిరిగి బీజేపీ కార్యకర్తలు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, గ్రామ బిజెపి యువకులు మహిళలు పాల్గొన్నారు.

8న జనగామలో కార్మిక గర్జన

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్

నవతెలంగాణ-మద్దూరు



భవన నిర్మాణ, హమాలీ కార్మికుల సమస్యల సాధనకై ఈ నెల 8న జనగామ పట్టణంలో జరిగే కార్మికుల గర్జన బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధూల్మిట్ట, లింగాపూర్ గ్రామాలలో జరిగిన కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండ్లి, డెలివరీ కేసులకు ఇస్తున్న రూ.30 వేల ఆర్థిక సాయాన్ని కళ్యాణ లక్ష్మి మాదిరిగా లక్ష రూపాయలకు పెంచాలన్నారు. లేబర్ కార్డు రెన్యువల్ ఐదు సంవత్సరాల నుంచి పది సంవత్సరాలకు పెంచాలన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికుల అందిస్తున్న సంక్షేమ పథకాలు హమాలీ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 8న జనగామ పట్టణంలోని ప్రిస్టన్ గ్రౌండ్‌లో జరిగే భవన నిర్మాణ, హమాలీ కార్మికుల గర్జన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర రాజు, మీస శేఖర్, మీస మహేందర్, గుజ్జుక అనిల్, పబ్బల్ల రాజయ్య, ఎర్ర రాజశేఖర్, రాజపేట బాలయ్య, శివల్ల సదయ్య, ఎలకపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసే పనులన్నీ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 43 వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్థానిక వార్డు కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లంతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, అర్పి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోప నిర్మూలనే సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీం ముఖ్య ఉద్దేశం

- సీఎం కేసిఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీం ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ- దుబ్బాక





విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం, బడి పిల్లల హాజరు శాతాన్ని పెంచడం, డ్రా పౌట్లను తగ్గించడం, పిల్లల్లో సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ప్రభుత్వం "సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీం"ను అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తెలిపారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు ఆకలితో ఉంటే విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టలేరని, ఉపాధ్యాయులు బోధించే పాఠాలు అర్థం కావన్నారు. పాఠ్యాంశాలు బోధపడాలంటే వారికి పోషకాలతో కూడిన అల్పాహారం అందిస్తేనే ఇది సాధ్యపడుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రథమంగా దుబ్బాక జెడ్ పిజిహెచ్ఎస్ పాఠశాలను ఎంపిక చేసినట్లు, దసరా తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ స్కీం అమలు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ వేలేటి భాస్కర శర్మ, ఎంఈఓ జోగు ప్రభుదాస్, 14 ,16 వార్డుల కౌన్సిలర్లు ఆస యాదగిరి,దేవుని లలిత చంద్రయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, జెడ్పిజిహెచ్ఎస్ హెచ్ఎం వంగ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు, ఉపాధ్యాయ బృందం, పలువురు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-మర్కుక్



ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నేతృత్వంలో మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ సిఎం కెసిఆర్ మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నరన్నారు. పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాల ముందే అల్పాహారం అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులను సన్మానించి, మర్కుక్ కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో రూ.25 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి రాజమౌళి, గజ్వేల్ ఎంఈఓ సునీత, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిడిపివో రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, నాయకులు సాయిని మహేష్ పుట్ట ఆంజనేయులు కిషోర్ తదితరులున్నారు ఉపాధ్యాయులు అమర్‌నాథ్ రావు, శ్రీనివాస్ రావు,వెంకట రమణ, విద్యాధర్ రెడ్డి, వందన,తదితరులున్నారు.

అక్కెనపల్లిలో నలుగురు అభ్యర్థులు కానిస్టేబుళ్లుగా ఎంపిక

నవతెలంగాణ-నంగునూరు



మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సిద్దిపేటలో ఉచిత కానిస్టేబుల్ శిక్షణ అందిపుచ్చుకుని మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో మామిడి రమేష్, అర్సం సాయి కుమార్, పసులాది నాగరాజు, ఎంటె సురేష్‌లు కానిస్టేబుళుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులు శుక్రవారం రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్‌లతో కలిసి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తమది నిరుపేద కుటుంబం కాగా మంత్రి హరీష్ రావు ఉచిత కానిస్టేబుల్ శిక్షణ ద్వారా కష్టపడి కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల తమ కుటుంబంలో ఆనందాన్ని నింపాయని తెలిపారు. అనంతరం కానిస్టేబుళ్లగా ఎంపికైన అభ్యర్థులకు గ్రామస్థులు సమక్షంలో వారికి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు గుడికందుల శ్రీనివాస్, లకిడే రాజు, నాగారపు కృష్ణ, రాజయ్య, రాజేశం, గ్రామ యువ నాయకులు, పాల్గొన్నారు

గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

- ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-వర్గల్



దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోనే కొనసాగుతున్నట్లు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాఖరం గ్రామంలో నూతన గ్రామ గ్రామపంచాయతీ భవనన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరుగుతుందని గత ప్రభుత్వాల పాలనలలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమాడ దూరంలో ఉండేవని ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వంలో పట్టణం పల్లెలు అని తేడా లేకుండా అభివృద్ధిలో ముందున్నాయని రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం వచ్చినా కెసిఆర్ ముందుండి వారి కష్టాలను తీరుస్తున్నారని పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలను పట్టణాలను అద్దంల తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల ప్రభాకర్, ఉప సర్పంచ్ భాస్కర్,ఎంపీపీ లతరమేష్,మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సంతోష వెంకటేష్, ఎంపీడీఓ స్వర్ణకుమారి, వార్డు సభ్యులు బాలక్రిష్ణ, కిష్టమ్మ కార్యదర్శి నాగరాజు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాదాన్యత

నవతెలంగాణ-మర్కుక్



దేశంలోకెల్లా తెలంగాణలోనే క్రీడలకు, క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం లభిస్తోందని, ఊరూరా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు చేసి, స్పోర్ట్స్ కిట్లు అందించి మరీ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో సిఎం కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లును అందజేశారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడాప్రాంగణాలు, కిట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఈ ప్రాంతానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్,మండల కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, నాయకులు అలేటి సంతోష్ రెడ్డి,సాయిని మహేష్, పాములపర్తి కర్ణాకర్, గణేష్, పుట్ట ఆంజనేయులు కిషోర్,క్రీడాకారులు సంతోష్,బాల్ రాజు, తదితరులున్నారు.

వర్ధరాజ్ పూర్ పాఠశాలకు ప్లేట్లు, గ్లాసులు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు లక్కాకుల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ వర్ధాజ్ పూర్ మాజీ సర్పంచ్, మండల కోఆప్షన్ లక్కాకుల సాహేర నరేష్ ప్లేట్లు, గ్లాసులు అందజేయడం అభినందనీయమని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మంచి సృజనాత్మక కలిగి ఉంటారన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరలన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధరాజ్ ప్రాథమికోన్నత పాఠశాల చదివే 141 మంది విద్యార్థులకు లక్కాకుల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ లక్కాకుల నరేష్ , వారి తండ్రి కీ.శే లక్కాకుల పెంటయ్య పటేల్ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న బోజనం తినడానికి ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఎంపీటీసి ఫోరం మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్,ప్రదానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు ఇబ్రహీం, వెంకటేష్, కనకారావు, కవిత, పద్మజ, విద్యార్థులు, తదితరులున్నారు.

ప్రభుత్వం ఆశాల సమ్మెపై స్పందించాలి.



నవతెలంగాణ-తొగుట

ప్రజల ఆరోగ్య సమస్యల కోసం కృషి చేస్తున్న ఆశాల సమ్మెపై పప్రభుత్వం స్పందించాలని ఆశాలు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు చేస్తు న్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తమ ఆరోగ్య సమస్యలు పక్కన పెట్టి ప్రజల ఆరోగ్య సమస్యల గురించి నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామలల్లో నిత్యం ప్రజల ఆరోగ్య సమస్యల పై అధికారులకు తెలియజేస్తూ వారికి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో లాగా ఆశాలకు ఫోన్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, నసీమ బేగం, నహేధ, ప్రవీణ, కనకవ్వ, స్వరూప, కృష్ణవేణి, లక్ష్మీ, సౌందర్య, రూప తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



- శాస్త్రవేత్త డా. బీ ఎస్ రావ్, అర్టికల్చర్
- హెచ్వోలు అనిల్, భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని అర్టికల్చర్ శాస్త్రవేత్త డా. బీ ఎస్ రావ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫామాయిల్ సాగుతో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. అంతక ముందు ఆయిల్ ఫామ్ మొక్కలు ఎలా పెంచాలనీ , పెంపకం దశ నుండి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా వహించాలని శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో అర్టికల్చర్ హెచ్వోలు అనిల్, భాస్కర్ రెడ్డి , గ్రామ ఉప సర్పంచ్ స్వప్న రవి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నక్కల రాఘ రెడ్డి, అగ్రికల్చర్ ఏవో ప్రవీణ్, ఏఏవో అరుంధతి, రైతులు నిమ్మ సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు .

జాతీయస్థాయిలో హుస్నాబాద్ అత్యంత అభివృద్ధి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ జాతీయ స్థాయిలో అత్యంత అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీగా అవార్డును సొంతం చేసుకుని అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో 7వ వార్డులోని బిఎల్ఆర్ నగర్ లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన పార్క్, రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో 2014 ముందు గతుకుల రోడ్లు ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గల్లి గల్లికి రోడ్లు వేయించిన ఘనత తమదేనన్నారు. హుస్నాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్రాగునీరు కోసం బిందెలు పట్టుకుని మహిళలు బావుల దగ్గరికి, బోర్ల దగ్గరికి వెళ్లే పరిస్థితి ఉండేదని అలాగే ట్యాంకర్లతో సరఫరా చేయడం జరిగేదన్నారు. మహాసముద్రం గండి పూడ్చడం ద్వారా హుస్నాబాద్ ప్రాంతంలో భూగర్భజల నీటి వనరులు పెరిగి అలాగే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు ఇస్తున్నామన్నారు. హుస్నాబాద్ పట్టణాన్ని నగర పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా చేయడం ద్వారా అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఇండోర్ స్టేడియం, డిగ్రీ కాలేజీ, ఉమెన్స్ హాస్టల్, టిటిసి భవనం, దయాలసిస్ సెంటర్, ఓపెన్ జిమ్,ఎల్లమ్మ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ, బస్తీ దావఖాన,సోషల్ వెల్ఫేర్ గురుకులం, ఎస్టీ గురుకులం, మున్సిపాల్ షాపింగ్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయం, పాలిటెక్నిక్ కాలేజీ, సిసి రోడ్లు, డ్రైనేజీలు,డంపింగ్ యార్డ్, డబుల్ బెడ్ రూం తదితర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో శాశ్వత అగ్నిమాపక కేంద్రం, అగ్నిమాపక కేంద్రంలో ఒక అగ్నిమాపక వాహనం , అగ్నిమాపక కేంద్రాన్ని నిర్వహించడానికి 18 మంది శాశ్వత అగ్నిమాపక సిబ్బందిని సీఎం కేసీఆర్, హెూం శాఖ మంత్రి మంజూరు చూసినట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కృషితో తెలంగాణలోని పట్టణాలు సరికొత్త రూపు సంతరించుకుని నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మోటర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రవాణా రంగ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019లో తెచ్చిన మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పది రవికుమార్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్ -సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారన్నారు. వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారన్నారు. ఉద్యోగాలు లేక వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం రోడ్డు భద్రత బిల్లు 2019 చట్టం చేసిందని విమర్శించారు టోల్ గేట్ చార్జీలు,పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించాలని, గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు, పెనాల్టీలు తగ్గించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మండల భాస్కర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య, ఫెడరేషన్ జిల్లా నాయకులు భాష బోయిన నర్సింహులు, మల్లం ప్రదీప్ కుమార్, వనం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధన కోసం దండోరా మోగిస్తాం

- చేర్యాల పట్టణ మాదిగ కులస్తులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే ఊరూరా దండోరా మోగిస్తామని మాదిగ కులస్తులు అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 26వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చేర్యాల మాదిగ కుల సంఘం నాయకులు కూర్చున్నారు. వారికి జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కండువాలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరాహారదీక్షల నిర్వహణ కోసం రూ.2016లను మాదిగ కుల సంఘం తరుపున జేఏసీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం జరిగే ఉద్యమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మీనమేశాలు లెక్కపెట్టకుండా తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఊరురా మాదిగ డప్పులతో దండోరా మోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లిగారి యాదగిరి, ముస్త్యాల రాజేశ్వర్, కర్రోల్ల భాస్కర్, భూమిగారి రాజేందర్, భూమిగారి ప్రభాకర్, దామోదర్, రమేష్, మల్లేశం, మధుకర్, విజయ్, విష్ణు, బాబు, మహేందర్, రామగల్ల జూకయ్య, మహేందర్, భూమయ్య, నర్సింలు, శ్రీనివాస్, మహేందర్, శ్రీధర్, యాదగిరి, శ్రీనివాస్, బస్వగళ్ళ సిద్దయ్య, నవీన్, ఎర్ర మైసగళ్ళ బుచ్చిబాబు, శ్రీకాంత్, కరుణాకర్, సనవాల ప్రసాద్, ఎల్లయ్య, పాకాల అనిల్, సుంచు యాదయ్య, ఎర్రోళ్ల రమేష్, పాముల అర్జున్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

కాంగ్రెస్ పార్టీనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోకి లింగాయపల్లి తండాలో సుమారుగా 50 మంది కార్యకర్తలు బీజేపి, బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా జరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందారు లాలు, మాజీ మండల అధ్యక్షడు దశరథరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సూరంపల్లి ప్రవీణ్, మల్లారెడ్డి, సత్యం, సంపత్ రెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలంపూర్ మహాపాదయాత్రను ప్రారంభిస్తున్నారని ఎమ్.ఎస్.పి రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ అన్నారు. శుక్రవారం గజ్వేల్ అంబేద్కర్ భవనంలో సమావేశం అయ్యారు. జోగులంబా గద్వాల్ జిల్లా నుంచి అలంపూర్ పాదయాత్ర ప్రారంభించనున్న రని పేర్కొన్నారు. మాదిగల విశ్వర మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్.ఎస్.పి) రాష్ట్ర నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముద్రాతి కృష్ణ , యం.ఈ.ఎఫ్ గజ్వేల్ అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గజ్వేల్ లోని స్థానిక అంబేద్కర్ భవనంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు మైస రాములు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం దండోరా దళపతి మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా మాదిగల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్సి వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అలంపూర్ నుండి సికింద్రాబాద్ వరకు చేపట్టబోయే మాదిగల విశ్వరూప మహాజన పాదయాత్రను రాష్ట్రంలో , జిల్లాలో ఉన్న మాదిగ మేధావులు , మాదిగ ఉద్యోగులు , దండోరా నాయకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జ్ ఉబ్బని ఆంజనేయులు , పోతగాళ్ల లింగం , రామస్వామి , పైస బాబు , పొట్ట కరుణాకర్ , కృష్ణ , బురుగుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ- సదాశివపేట: ఆడపడుచులకు సర్కార్ తరపున ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరల పేరున సారె పంపడం జరుగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల పండుగలకు కానుకలను అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా బతుకమ్మ చీరలను అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి యువకులు క్రీడా సామాగ్రితో ఆటలు ఆడి శారీరిక, మానసిక ఉల్లాసంతో ఉండాలని యువకులను కోరారు. గ్రామంలో నూతనంగా రూ.20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవకాన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సీడీసి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ఈఎంసి వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో పూజ, ఏఈపిఆర్ సుధీర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీలు మాధవరెడ్డి, సునీత సుధాకర్, అల్లం లలిత, సర్పంచులు హనుమంత్ రెడ్డి, కుందన రాజు, శ్రీనివాస్, శ్రీహరి, శ్రీవాణిదశరథ్, నగేష్, శేఖర్, అశోక్, సలావుద్దీన్, సిద్ధన్న, మాజీ ఎంపిటిసిలు శివకుమార్, పాండరి, మాజీ సర్పంచులు సుదర్శన్, మాణిక్, సత్యనారాయణ పాల్గొన్నారు

వెంటనే చెరువు కట్ట గండిని పూడ్చాలి

నవతెలంగాణ-కొండపాక

వెలికట్ట చెరువుకు గండిపడి నీరు వృధాగా బయటకు వెళుతుందని దానిని వెంటనే పూడ్చాలని గ్రామస్తులు కోరారు గ్రామ ప్రజలు శుక్రవారం చెరువు గండిని సీపీఐ(ఎం) బృందం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మట్లాడుతూ వర్షాకాలంలో చెరువులోకి వస్తున్నటువంటి నీరు వృధా అవ్వడం తోటి చెరువు కింద ఉన్న బావులు,బోరుల భూగర్భ జలాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి చెరువు కట్ట గండిని పూడ్చాలని కోరారు. గొర్రెలకు మేకలకు పశువులకు ఈ నీరు వెళ్లి పోవడంతో అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. చెరువు మత్తడి నుండి పోవాల్సినటువంటి నీరు వెనక భాగము నుండి వెళుతున్న ప్రజా ప్రతినిధులు చూస్తున్నారే తప్ప పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు.వెంటనే మరమ్మతులు చేపట్టి గండిని పూర్చకపోతే గ్రామ ప్రజలందరూ ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు.చెరువు కట్టను పరిశీలిస్తున్న కార్యక్రమంలో నాయకులు కొమరవెల్లి కనకయ్య రోడ్డ బెల్లమయ్య మెరుగునివాస్, యాదయ్య,రాజు,తదితరులు పాల్గొన్నారు

చేపల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి

నవతెలంగాణ-కొండపాక

చేపల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక గ్రామంలో బతుకమ్మ చెరువు నల్ల చెరువులలో చేపలను వదిలారు. ఆయన మాట్లాడారు . అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బతుకమ్మ చీరలు, గృహలక్ష్మి కింద మంజూరైన ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురి రెడ్డి , ఎంపీటీసీలు మంచాల అనసూయ కనక రాములు , ఆరుట్ల లక్ష్మీ కనకయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గణపురం మల్లేశం, రాజు, స్వామి, బండి చంద్రం ముదిరాజ్ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశలను కొనసాగించాలి

నవతెలంగాణ-దౌల్తాబాద్

వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మండల పరిధిలోని ముబారాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేశారు. జోహార్ చాకలి ఐలమ్మ అని నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా,బానిసత్వ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని ఎమ్మెల్యే రఘునందన్ రావు కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగ నిలిచి ఎందరికో ఆదర్శమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోతరాజు కిషన్ , రాయపోల్ బీజేపీ పార్టీ అధ్యక్షులు వెంకట గౌడ్, ఉప సర్పంచ్ కానుగుల స్వామి, ఎంపీటీసీ తిరుపతి, కోనాయిపల్లి సర్పంచ్ కొత్త సురేందర్ రెడ్డి, కుమ్మరి నర్సింలు, జిల్లా అధికార ప్రతినిధి యాదగిరి, ముత్యాల శ్రీను,బొట్కు లక్ష్మణ్, రమేష్,రజక సంఘం అధ్యక్షుడు నర్సింలు,ఉపాధ్యక్షులు, నాగరాజ్,అశోక్, కుమార్,స్వామి,గణేష్,యాదగిరి, అజయ్, భాను,సైదయ్య,రమేష్, ముత్యం గారి సతీష్, కురుమ గణేష్, బోరింగ్ శ్రీనివాస్, గొల్ల మల్లేశం తదితరులున్నారు.

మండలాన్ని కరీంనగర్‌లో కలిపేందుకు కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ-బెజ్జంకి: బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించినట్టు కరీంనగర్ జిల్లా పోరాట సమితి సభ్యులు దోనే వెంకటేశ్వర్ రావు, మానాల రవి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులకు కరీంనగర్ జిల్లా పోరాట సమితి సభ్యులు వినతిపత్రమందజేశారు. బెజ్జంకి మండలంతో పాటు కోహెడ, హుస్నాబాద్ మండలాలను సైతం యథావిధిగా కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు మేనిఫెస్టోలో చేర్చాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మేనిఫెస్టో కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేసినట్టు పోరాట సమితి సభ్యులు తెలిపారు. కరీంనగర్ పోరాట సమితి సభ్యుల వినతి మేరకు మద్దుతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నేతలకు వేంకటేశ్వర్ రావు, రవి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలి

నవతెలంగాణ-మర్కుక్

రైతులు వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని మర్కుక్ మండల వ్యవసాయాదికారి డా. టి.నాగేంధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో సాగు చేస్తున్న ఎండు మిరప పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కేవలం సాంప్రదాయ పంటలు వంటి వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలనే కాకుండా అధిక లాభాలు వచ్చే ఎండుమిరప, బొప్పాయి, స్వీట్ కార్న్, పందిరి కూరగాయలను ఎత్తయిన బెడ్లు వేసుకొని మల్చింగ్ షీట్లను, డ్రిప్ ద్వారా సాగు చేయాలని రైతులకు సూచించారు. గజ్వేల్ ప్రాంత రైతులకు వంటిమామిడి కూరగాయల మార్కెట్ అందుబాటులో ఉండటంతో మంచి లాభాలు రావడానికి అవకాశం ఉందన్నారు. రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేయడం వల్ల ఆశించిన మేరకు లాభాలు రావడం లేదని తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణువర్ధన్, రైతు శ్రీనివాస రెడ్డి, తదితరులున్నారు.

ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపిక

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు గ్రామానికి చెందిన వెంకయ్యగారి రాజేశ్వర్ రెడ్డి బుధవారం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. నంగునూరు చెందిన స్నేహితులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రాజేశ్వర్ రెడ్డిని అభినందించారు.

దశలవారీగా అన్ని వార్డుల్లో సీసీ రోడ్డు

నవతెలంగాణ-నంగునూరు

మంత్రి సహకారంతో దశలవారీగా అన్ని వార్డులో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకుందామని గ్రామ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు మండల అంక్షాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. సమిష్టి నిర్ణయాలతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వార్డు సభ్యులు సిద్దిమల్లు, సునంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయాలి.

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయడ మే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. శుక్రవారం మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంలో 9 ఏళ్లలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇది తెలంగాణ సాధించిన విజయమని, తెలంగాణ రాకుంటే కాళేశ్వరం జలాలు చూసే వారమా అని ప్రశ్నించారు. సబ్బండ వర్గాల సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన చిక్కుడు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానిం చారు. బూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, నాయకులు వంగ కనకయ్య, బోయిని బాలరాజు, స్వామి, కర్ణాకర్, మహేందర్, కనకయ్య, దయాకర్, బి.స్వామి, రవి, మధార్, మోధిన్, స్వామి, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గృహ లక్ష్మి డబుల్ బెడ్ రూం ఇండ్లను గ్రామ సభలో ఎంపిక చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమం కోసం చేపట్టిన గృహలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరుతూ శుక్రవారం ఐఓసీ కార్యాలయం ఎదుట సీపీఐ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉన్న అర్హులకు గృహ లక్ష్మి పథకం, డబుల్ బెడ్ రూం ఇండ్లను గ్రామ సభలు, అధికారుల సమక్షంలో లబ్దిదారులను ఎంపిక చేయడం లేదన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు.

సొంతింటి కల నెరవేర్చిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-కొండపాక

నిరుపేదల సొంతింటి కల సీఎం కేసీఆర్ నెరవేర్చాడని ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి సర్టిఫికెట్లు దసరా పండుగకు ప్రభుత్వం అందించిన చీరలను, యువకులకు కేసీఆర్ కిట్లు స్థానిక సర్పంచ్ కర్ర లక్ష్మితో కలిసి పంపిణీ చేశారు. నిరుపేదల కోసం తిప్పారం గ్రామంలో 105 ఇండ్ల ను మంజూరు చేస్తూ ప్రభుత్వం అందించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాలను అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతో మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం యువకులకు కేసీఆర్ క్రీడాకిట్లు అందించి యువకులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కోరే చరణ్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

ఆరోగ్య వాతావరణం కల్పించడంలో సపాయిల పాత్ర కీలకం

నవతెలంగాణ-కొండపాక

గ్రామాల్లో ఆరోగ్య వాతావరణం కల్పించడంలో సపాయి కార్మికుల పాత్రగా ఎంతో కీలకమైందని కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ ఐలం శివ యాదవ్ అన్నారు శుక్రవారం కుకునూరు పల్లి, ముద్దపూర్ గ్రామాల సపాయి కార్మికులకు బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సపాయిల సేవలకు ప్రతి ఏటా కార్మికులకు తన వంతు సహకారంగా కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.

ఉపయోగంలోకి వచ్చిన దుద్దెడ బస్టాండ్

నవతెలంగాణ-కొండపాక

దశాబ్ద కాలం క్రితం నిర్మించి నిరుపయోగకరంగా ఉన్న కొండపాక మండలం దుద్దెడ ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకువచ్చారు. గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ ఆధ్వర్యంలో పునరుద్ధరణ చేపట్టి శుక్రవారం బస్టాండ్ నుంచి బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. బస్టాండ్ నుంచి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బాలాజీ గోనె శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

బీజేవైఎం అధ్యక్షులుగా దాసరి స్వామి

నవతెలంగాణ-కొండపాక

ఉమ్మడి కొండపాక మండలం బీజేవైఎం అధ్యక్షుడిగా మేదినీపూర్ గ్రామానికి చెందిన దాసరి స్వామిని నియమించినట్లు మండల అధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డి తెలిపారు. దాసరి స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి , జిల్లా బీజేవైఎం అధ్యక్షులు బొంగోని సురేష్, మండల ఇంచార్జ్ కుడిక్యాల రాములు, మండలాధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ముద్దాపూర్‌లో బీసీ బందు మంజూరు పత్రాల పంపిణీ

నవతెలంగాణ - కొండపాక

కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ గ్రామంలో పలువురికి మంజూరైన బీసీ బందు మంజూరు పత్రాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం అందజేశారు. బీసీల కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దౌల్తాబాద్ :

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య సంఘటన మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిక్కుడు స్వామి 48 గత ఐదు సంవత్సరాలుగా మద్యానికి భానిసై గురువారం తన వ్యవసాయ క్షేత్రంలో చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి కుమారుడు ప్రదీప్ ఫిర్యాదు మేరకు దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేస్ నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొరకు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 50 మంది యువకులు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని జనగామ, చౌటపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఐలన్న ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. పార్టీ పోరాటాలకు ఆకర్షితులైన యువకులు పార్టీలో చేరారు.

రెవిన్యూ డివిజన్ సాధనే లక్ష్యం

నవతెలంగాణ-దుబ్బాక

రెవిన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా కృషి చేద్దామని దుబ్బాక రెవిన్యూ డివిజన్ జేఏసి ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ కోరారు. రెవెన్యూ డివిజన్ వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ప్రజలు, వ్యాపారస్తులకు కరపత్రాలను పంపిణీ చేశారు.వచ్చే ఎన్నికల్లోగా దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ శ్రీరామ్ వెంకటేశ్వర్లు విగ్రహానికి వినతి పత్రం అందజేశారు జేఏసీ సభ్యులు రాజేష్, రాజేందర్, సంతోష్, యాదగిరి, కృష్ణ, విష్ణు,సంజీవ్, చంద్రశేఖర్ ఉన్నారు.

యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన సర్పంచ్.

నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర ప్రభుత్వం యువకులకు క్రీడలపై దృష్టి సారించేందుకు ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్ అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ ప్రభుత్వం యువకుల ఆటల కోసం క్రీడా ప్రాంగ నాలను ఏర్పాటు చేసిందన్నారు.అదేవిధంగా క్రీడా సామగ్రిని ప్రభుత్వం అందించడం గొప్ప విషయమన్నారు. క్రీడలతో మనోల్లాసం, ఆత్మస్థైర్యం, మన శాంతి కలుగుతుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామలల్లో యువకులను క్రీడలపై మక్కువ పెంచేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ యువజన సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ గౌడ యువకులు శుక్రవారం పట్టణ పరిధిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం చేర్యాల పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా గుడాల శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడిగా ఆకుల నరేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా నెరెళ్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుడిగె శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిగా ఇలిటం పెంటయ్య గౌడ్, కోశాధికారిగా బొంగోని అవినాష్ గౌడ్, సలహాదారులుగా కొరుకొప్పుల సిద్ధార్థ గౌడ్, నరిగె దుర్గాప్రసాద్ గౌడ్, బురగోని నరేష్ గౌడ్, బొంగోని రమేష్ గౌడ్, బబ్బూరి దినేష్ గౌడ్, ఆకుల భాను గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సర్పంచ్ ముక్క కనకయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో రూ.13 లక్షల నిధులు కేటాయించి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. పాలకవర్గ సభ్యులు నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నుంచే పాలన సాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్లా స్వరూప శ్రీనివాస్, వార్డు సభ్యులు సిరిమల పద్మ భాస్కర్, ఇరుమల్ల అశోక్ కుమార్, భీమ్ రెడ్డి జగత్ రెడ్డి, కొండపాక మంజుల, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ రమేష్

నవతెలంగాణ- జోగిపేట : జోగిపేట ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ పి. రమేష్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఎస్సార్ బిజీఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలను చేపట్టిన అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.అడవి రాజు, ఆర్.లలిత , అనసూర్య ఇతర బోధన మరియు బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అరుణ భాయి

నవతెలంగాణ సంగారెడ్డి : సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కే. అరుణభాయి పదవీ బాధ్యతలు స్వీకరించారు. జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న డాక్టర్ అరుణ బాయి పదోన్నతి మీద రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా సంగారెడ్డికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌కు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ బాయి మాట్లాడుతూ విద్యార్థులకు సక్రమంగా విద్యాబోధన అందిస్తూ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు అందరి సహాయ, సహకారాలు తీసుకుంటానన్నారు.

అక్రమ వెంచర్‌తో సంబంధం లేదు

నవతెలంగాణ- జిన్నారం : మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా సౌఖ్య డెవలపర్ పేరిట అక్రమ వెంచర్ వేసి ఖాళీ జాగాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన వ్యవహారమై జారీ అయిన షోకాజ్ నోటీసుకు పలువురు వార్డు సభ్యులు స్పందించారు. ఈ వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదంటూ వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. డీపీఓకు వ్యక్తిగతంగా లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన వారిలో వార్డు సభ్యులు వీరేశంగౌడ్, శివశంకర్, నర్సింగరావు పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ- జోగిపేట : జోగిపేట మున్సిపల్ పరిధిలోని బుడగ జంగాల కాలనీకి చెందిన రామస్వామి (56) కుటుంబ సభ్యులు ఎవరు పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన బ్లేడుతో గొంతు కోసుకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. అతనికి ఉన్న ఇద్దరు కుమారులు ఇటీవల మరణించారు. అతని వద్ద ప్రస్తుతం పెద్ద కోడలు చంద్రమ్మ మాత్రమే ఉంటుంది. విషయం తెలుసుకున్న జోగిపేట ఎస్సై అక్కడికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం, మద్దూరు, దూళ్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ పేద ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సీఎం బ్రేక్ పాస్ట్ కార్యక్రమం ప్రారంభం

నవ తెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం కోసమే ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీఎం అల్పాహారం కార్యక్రమాన్ని చేపట్టామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డిలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్ పాస్ట్ పథకాన్ని శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కుల ఉన్నత పాఠశాలలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ బాలమణి నరేందర్, ఎంఈఓ బుచ్చనాయక్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివేది ఎక్కువ మంది పేద విద్యార్థులే ఉంటారని, వాళ్ళు ఆర్థిక ఇబ్బందుల వల్లనో, సమయాభావం లేకనో ఇండ్ల వద్ద అల్పాహారం చేయకుండానే కాలికడుపున పాఠశాలకు వచ్చి పస్తులు ఉంటున్నారనే ఉద్దేశ్యంతోనే సీఎం కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్పదన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించేందుకు, విద్యార్థులు ఆరోగ్యకర జీవితాన్ని కొనసాగించాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీఎం బ్రేక్ పాస్ట్ అందిస్తున్నారన్నారు. అనంతరం దసరా కానుకగా అందించే బతుకమ్మ చీరలను మహిళలకు, యువకులకు సీఎం స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేశారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ



కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్త, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ భారతి,సీడీపీఓ హేమభార్గవి, రైతుసమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రవి నాయక్, ఎంపీటీసీ దశరథ, నారాయణ రావు, కిషన్ రావు, కాంతరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రవేట్ స్కూళ్లతో ప్రభుత్వ పాఠశాలలు పోటీపడాలి

ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ- జోగిపేట

ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీపడి మంచి ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు చదువు, ఆరోగ్యంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. దసరా పండగ సెలవుల తర్వాత పూర్తిస్థాయిలో పథకం అమలు అవుతుందన్నారు. అల్పాహారంపై ఎస్ఎంఎస్ కమిటీలు సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. విద్యార్థులు కూడా చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నాణ్యమైన పోషక విలువలు కలిగిన అల్పాహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణను అలవర్చుకుని ముందుకేళ్తే, దేశానికి దారి చూపే గొప్ప వ్యక్తులుగా తయారవుతారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, ఎంపీడీవో సత్యనారాయణ, కమిషనర్ తిరుపతి, ఎంఈవో కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్ రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర



అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మాణయ్య, మాజీ ఎఎంసీ చైర్మన్ మల్లిఖార్జున్, కౌన్సిలర్ దుర్గేష్, హెచ్ఎం నరేష్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింలు, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరోత్తమ్, రాజమల్లు, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సత్యం, రవీందర్‌గౌడ్, లక్ష్మణ్, అనిల్, ఉల్వాల వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ - మెదక్

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏడుపాయల్లో నిర్వహించనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుపాయల్లో భక్తులకు వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఏడుపాయల అభివృద్ధికి ఇటీవల రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. ఈ నిధులతో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,



పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ధర్మకర్తలు మానమ్మ కిషన్, సిద్ధిరాములు, వెంకటేశం, మనోహర్, నాగభూషణం, మోహన్ రావు, సాయిలు, పెంటయ్య, చక్రపాణి, రఘువీర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, మద్దూరు సర్పంచ్ కంఠరెడ్డి జనార్ధన్ రెడ్డి అన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం నుంచి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను పాప్రారంభించినట్లు తెలిపారు. మద్దూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోప్ప కనకమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, పిఎసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, నాయకులు పిడిశెట్టి గౌరీషా, బోయిని పవన్ కుమార్, పిట్టల నరేష్, సతీష్, చిలుక బాబు, ఉల్లెంగల బిక్షపతి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి షకీల్ అహ్మద్, ఎఫ్ఎం షౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు

ముదిరాజ్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు : సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 8వ తేదిన జరిగే ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్, మత్స్య సహకార సంఘం బాద్యులు కోరారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి వాల్ ఫోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్య సాధన కోసం ఆయా గ్రామాల్లోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ముదిరాజ్‌ల జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలన్నారు. ముదిరాజ్ సంఘ నాయకులు గౌరబోయిన కనకయ్య, కొండిల్ల రాజు, నీల స్వామి, సాంబయ్య, చింతల రాజు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన అన్నా చెల్లెలు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో సిద్దిపేట రూరల్ మండలం రావురుకుల గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు సత్తా చాటారు. గ్రామానికి చెందిన ఏర్పుల భగవాన్, ఏర్పుల మౌనికలు అన్నా చెల్లెలు కాగా వారిది చాలా పేద కుటుంబం. కొద్ది సంవత్సరాలుగా వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారు ఎలాగైనా పోలీస్ శాఖలు ఉద్యోగం పొందాలనే సంకల్పంతో ఎంతగానో శ్రమించి సక్సెస్ అయ్యారు. కాగా అన్నా చెల్లెలు ఇద్దరు కానిస్టేబుళ్లుగా ఎంపిక అవడం పట్ల గ్రామ సర్పంచ్ నీరటి కవిత రవీందర్ సంతోషం వ్యక్తం చేశారు.

పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన పలువురికి అభినందనలు

నవ తెలంగాణ-కొండపాక : కొండపాక మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు వారిని ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు శుక్రవారం అభినందించారు దుద్దెడ గ్రామానికి చెందిన దయ్యాల శ్రావణి, చిలుముల అరుణ్ కుమార్‌లు ఏఆర్ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించారు . ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిద్దె. శివకుమార్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి. నాగరాజు, ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు. పెద్దమ్మ గుడి అధ్యక్షుడు కాట రమేష్, ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండపాక కు చెందిన మునిగడప అఖిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు ఆయనను తెలంగాణ జాగృతి కార్యదర్శి అనంతుల ప్రశాంత్ శాలువా కప్పి అభినందించారు.

8న మాల మహానాడు సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలో ఆదివారం 8న మాల మహానాడు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారు చంద్రయ్య తెలిపారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ, యాదగిరి, ప్రసాద్ హాజరవుతున్నారు. మండలంలోని గ్రామాల మాల కులస్తులు సమావేశానికి హాజరు కావాలన్నారు. మాల కులస్తులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని దళిత బంధువు , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ సమస్యపై తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు తదితరులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

ప్రతి ఇంటికి బతుకమ్మ చీరలు

నవతెలంగాణ-గజ్వేల్ : ప్రతి ఇంటికి బతుకమ్మ చీరలు పంపిణి చేస్తున్నామని ఎఫ్‌డీసీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆదరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలచంద్రం, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్ చేతుల మీదగా బతుకమ్మ చీరలను శుక్రవారం పంపిణీ చేశారు.మండలంలోని పలు గ్రామాలలో సర్పంచుల అద్వర్యంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సబ్యులు నల్లా నాగేష్, అశోక్, కృష్ణ, వెంకటేశ్ గౌడ్ ,లక్ష్మి, హన్మత రెడ్డి, గ్రామ మహిళలు తదితరులున్నారు.